తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
5 మార్చి 2024
సంపుటి : 01
సంచిక :277
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## మహిళా సంక్షేమం మా లక్ష్యం

**-మహిళలకు అండగా అనేక పథకాలు**
**-మంత్రి సీతక్క వెల్లడి**



తరంగాలు-హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ, సంరక్షణ పథకాలు అద్భుతంగా అమలవుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. ఉచిత బస్సు, 500కే గ్యాస్ పథకం, గృహజ్యోతి కింది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు భరోసాగా మారిందని మంత్రి సీతక్క అన్నారు. మహిళా రక్షణతో పాటు, వారి కోసం చేపట్టిన వివిధకార్యక్రమాలపై అవగాహనా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఈసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించు -మిగతా 2 లో


## తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- అన్ని విధాలా సహకారం అందిస్తాం
- ఆదిలాబాద్ కేంద్రంగా 6వేల కోట్ల పనులకు శ్రీకారం
- విద్యుత్, రైల్వే ప్రాజెక్ట్ పనులు ప్రారంభించిన ప్రధాని మోదీ
- తెలంగాణకు పెద్దన్నలా సహకరించాలన్న సిఎం రేవంత్
- ఆదిలాబాద్ పర్యటనలో ప్రధానికి ఘనంగా స్వాగతం



తరంగాలు-ఆదిలాబాద్,

కేంద్రంలోని భాజపా ప్రభుత్వం దేశాభివృద్ధికి కృషి చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆదిలాబాద్‌లో రూ.7వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. రామగుండం ఎన్టీపీసీలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని జాతికి అంకితం చేశారు. దీంతో పాటు రైల్వే అభివృద్ధి పనులను ప్రారంభించారు. దేశంలోని అనేక రాష్ట్రాలు అభివృద్ధిలో దూసు కెళ్తున్నాయి. తెలంగాణ ఏర్పడి పదేళ్లు అయింది. ఈ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని అన్నారు. పేదలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధికి కృషి చేస్తుంది. గత పదేళ్లలో పేదరికం నుంచి 25 కోట్ల మంది బయటపడ్డారని మోదీ అన్నారు. ఆదిలాబాద్‌లో వర్చువల్ విధానంలో రూ.6 వేల కోట్ల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ఆయన.. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. 'రాష్ట్రాభివృద్ధికి సీఎం రేవంత్‌కు సంపూర్ణంగా సహకరిస్తాం. తెలంగాణలో గడిచిన పదేళ్లలో రూ.56 వేల కోట్లకుపైగా పనులు ప్రారంభించాం. అభివృద్ధిలో కొత్త అధ్యయనాన్ని లిఖించాం అని అన్నారు. అంబారీ - ఆదిలాబాద్ -మిగతా 2 లో



## టీనేజర్‌కు అరుదైన క్యాన్సర్..

-సాయం అందించిన సీఎం రేవంత్ రెడ్డి

తరంగాలు-హైదరాబాద్,

బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న.. నవీన్ అనే టీనేజర్ పరిస్థితి గురించి సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించారు.త్వరితగతిన బాధితుడి కుటుంబ సభ్యుల్ని సంప్రదించి.. అవసరమైన వైద్య సాయం చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వమే సదరు టీనేజర్ చికిత్సకు అన్ని ఖర్చులు భరిస్తుందని స్పష్టం చేశారు. నవీన్‌కు పూర్తిగా నయమయ్యేంత వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిందిగా నిమ్స్ డాక్టర్లను సీఎం రేవంత్ కోరారు. నవీన్ ఈ అరుదైన క్యాన్సర్ మహమ్మారిని జయించి, పూర్తి -మిగతా 2 లో

## రాష్ట్రాభివృద్ధిలో రాజీలేదు

**-ఘర్షణాత్మక వైఖరి సరికాదు**
**-కేంద్రంతో సయోధ్యనే కోరుకుంటున్నాం**
**-ఆదిలాబాద్ సభలో సిఎం రేవంత్ రెడ్డి**



తరంగాలు-ఆదిలాబాద్,

ప్రధాని మోదీ రాకను నాలుగు కోట్ల మంది ప్రజలు స్వాగతిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్సంభందాలు కలిగి ఉండాలని తెలిపారు. ఘర్షణ వాతావరణం వస్తే ప్రజలకు మంచిది కాదని చెప్పారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని, తరవాత అభివృద్ధి ఎజెండా కావాలన్నారు. పదేపదే ఘర్షణాత్మక వైఖరి వల్ల నష్టపోయేది రాష్ట్రాల ప్రజలేనని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత అనేక విషయాలను ప్రధాని దృష్టికి తీసుకని వెళ్లామన్నారు. రోణభూములు సహా అనేక విషయాలను పరిష్కరించారని అన్నారు. అదిలాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో రాష్ట్రానికికి మోదీ పెద్దన్నలాగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి రక్షణ శాఖ భూములు ఇచ్చినందుకు సిఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తమ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సహకారం మరింత కావాలని కోరారు. రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన కార్యాచరణ తీసుకున్నామని అందుకు సహకరించాలని -మిగతా 2 లో

## దేశ ముఖచిత్రాన్ని మార్చిన ప్రధాని మోదీ

**-ఆదిలాబాద్ సభలో కిషన్ రెడ్డి**



తరంగాలు-ఆదిలాబాద్,

ఆదిలాబాద్‌లో బీజేపీ నిర్వహించిన సభలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. పదేళ్లలో దేశ ముఖచిత్రాన్ని ప్రధాని మోదీ మార్చేశారిన అన్నారు. అభివృద్ధిక ఇదేశాన్ని నమూనాగా నిలిపారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి బీజేపీకి 17 సీట్లు రావాలి. కేసీఆర్ పార్టీ నిన్నటి పార్టీ. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేసే పరిస్థితి లేదు. కుటుంబ, అవినీతి పాలనను కేసీఆర్ తెలంగాణ ప్రజలపై రుద్దారని మండిపడ్డారు. ఆర్థిక వ్యవస్థ బలపడితే దేశంపై విశ్వాసం పెరుగుతుంది. పేదలు, దళితుల అభివృద్ధికి కేంద్రం అనేక -మిగతా 2 లో



## గొర్రెల పథకం గోల్‌మాల్‌పై ఆరా

-దర్యాప్తు వేగవంతం చేసిన ఎసిబి

తరంగాలు-హైదరాబాద్,

గొర్రెల పథకం నిధుల గోల్‌మాల్‌పై ఏసీబీ దర్యాప్తు వేగవంతం చేసింది. గొర్రెలు, ఆవులు, బర్రెల స్కీంలో ప్రభుత్వ నిధులు దుర్వినియోగమైన విషయం తెలిసిందే. కేసుల నుంచి తప్పించుకోవడానికి ఈ ల్యాబ్‌లో డాక్యుమెంట్స్ ట్యాంపరింగ్ కూడా జరిగినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. పశుసంవర్థక శాఖలో అధికారులు కాంట్రాక్టర్ మొయినుద్దీన్‌తో కలిసి అవినీతికి పాల్పడ్డట్టు ఏసీబీ నిర్ధారించింది. మొయినుద్దీన్ వెనుక ఉన్న రాజకీయ నాయకుడి పాత్రపై -మిగతా 2 లో

## బయటపడ్డ జగన్ ఫ్యాక్షన్ ముసుగు

**-బరితెగింపు చర్యలకు పాల్పడుతున్న జగన్**
**-నారా లోకేశ్ ఘాటు విమర్శలు**



తరంగాలు-అమరావతి

ఓటమి ఖాయమని తేలిపోవడంతో ముఖ్యమంత్రి జగన్ ముసుగు తీసేసి ఫ్యాక్షనిస్టు పోకడలతో బరితెగింపు చర్యలకు పాల్పడుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ (దుయ్యబట్టారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ నియంత పోకడలకు తట్టుకోలేక ఇటీవల నెల్లూరు జిల్లాలోని సీనియర్ నేతలంతా చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. అయితే దాన్ని జీర్ణించుకోలేని సైకో జగన్... టీడీపీ నేతల ఇళ్లపై పోలీసులను ఉసిగొల్పారని మండిపడ్డారు. మాజీ మంత్రి నారాయణ అనుచరులైన విజేతారెడ్డి, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, ఫ్లైనాన్షియర్ -మిగతా 2 లో

## లంచం కేసుల్లో ఎంపిలు ఎమ్మెల్యేలకు షాక్

**-ఎవరు అవినీతికి పాల్పడ్డా విచారణకు అర్హులే**
**-వారికి ఎలాంటి మినహాయింపు లేదు**
**-సంచలన తీర్పు వెలువరించిన సుప్రీం ధర్మాసనం**



తరంగాలు-న్యూఢిల్లీ,

సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు రాజ్యాంగ రక్షణ,మినహాయింపు లేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు ఇచ్చింది. పార్లమెంటు, శాసనసభల్లో ఎవరైనా సభ్యులు అవినీతికి పాల్పడితే వారిని విచారించే విషయంపై భారత సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎలాంటి మినహాయింపు లేదని తేల్చి చెప్పింది. చట్టసభల్లో ప్రశ్నలు అడిగేందుకు, ప్రసంగించేందుకు, ఓట్లు వేసేందుకు లంచం తీసుకుంటే రక్షణ కల్పి -మిగతా 2 లో

# మహిళా సంక్షేమం మా లక్ష్యం

(మొదటి తరువాయి)

కోవాలని అధికార భావిస్తోంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాల్లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు, డాక్టర్లు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, స్వయం సహాయక సంఘాల నాయకురాళ్లతో పాటు ప్రతిభ కలిగిన విద్యార్థినిలు, తదితర మహిళలకు గౌరవపూర్వక సన్మానం నిర్వహించాలని అనుకుంటున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లతో పాటు ఇతర సంక్షేమ పథకాల లబ్దిదారులంతా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. 8న నియోజకవర్గ స్థాయిలో మహిళలతో సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నారు. ఇప్పటికే ఆర్టీసీలో ఉచిత ప్రయాణంలో మహిళలు ఆనందంగా ఉన్నారు. గ్యాస్ , గృహజ్యోతి పథకంతో మరింత ఆదరణదక్కింది.

క్షేత్రస్థాయి సమస్యలకు పరిష్కారం ఇస్తున్న గొప్ప పాలకుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. క్షేత్రస్థాయి సమస్యలకు అద్భుతమైన పరిష్కారం చూపిస్తూ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రూపకల్పన చేశారని కొనియాడారు. అందులో భాగంగానే మహిళా సంక్షేమానికి సంబంధించి అపూర్వమైన కార్యక్రమాలను తమ ప్రభుత్వం చేపట్టిందన్నారు. కేంద్రం బేటీ బచావో బేటీ పడావో అంటూ కేవలం నినాదాలు ఇస్తున్న సమయంలో నిజంగా విద్యార్థులను చదివించి, సంరక్షిస్తున్న ప్రభుత్వం మనదే అని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ, పారిశ్రామిక రంగాలలోనూ మహిళల కోసం అనేక కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు.కేంద్రం గ్యాస్ ధరలు పెంచడంతో మహిళలకు భారంగా మారడంతో 500కే సిలిండర్ ఇస్తున్నామని సీతక్క అన్నారు. ఎన్నికలయ్యాక ధరలతో మోదడం మోడీకి అలవాటుగా మారిందన్నారు. బండి సంజయ్ ఇతర నేతలు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్కటి లేదన్నారు. బీజేపీ నాయకులు మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తుందన్నారు. మనకు విద్వేషాలు, కొట్లాటలు ముఖ్యం కాదు. గలగల పారే గోదావరి జలాలు కావాలన్నారు. స్వల్పకాలంలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ అభివృద్ధిలో ముందుకు వెళుతోందని అన్నారు. గ్రామాలలో బిఆర్ఎస్ అరచకాలపై చర్చలు పెట్టి నాయకులను ఎక్కడిక్కడే నిలదీయాలని మంత్రి పిలుపునిచ్చారు.

# దేశ ముఖచిత్రాన్ని మార్చిన ప్రధాని మోడీ

(మొదటి తరువాయి)



చర్యలు చేపట్టింది. వచ్చే పదేళ్లలో భారత్ అభివృద్ధిపరంగా మరింత ముందుకెళ్తుంది. కేంద్రం తీసుకున్న చర్యలతో దేశవ్యాప్తంగా 25కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు. ఇప్పటికే తెలంగాణలో ప్రధాని మోదీ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. పలు ప్రాజెక్ట్‌లను ప్రారంభించారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. రాష్ట్రంలోని 17 ఎంపీ సీట్లకు గాను ఇప్పటికే 9 మంది అభ్యర్థులను బీజేపీ నాయకత్వం ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో ప్రధాని సభలు పార్టీ యంత్రాగానికి మరింత ఊపు తెస్తాయని బీజేపీ నేతలు భావిస్తున్నారు. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ పర్యటనల నేపథ్యంలో భారీ భద్రత ఏర్పాటు చేశారు.ఎస్పీజీ భద్రతా వలయంలో ఏరోడ్రం, ఇందిర ప్రియదర్శిని స్టేడియంలు చేరాయి. రెండువేల మంది భద్రతతో రక్షణ వలయం ఏర్పాటు చేశారు. రాజకీయ వేదికపైకి వెళ్లి బహిరంగ సభలో మోడీ ప్రసంగించారు. ఇందులో కిషన్‌రెడ్డితో పావిటు ఒకరిద్దరు కేంద్ర మంత్రులు, పార్టీ నేతలు బండి సంజయ్, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఆదిలాబాద్‌లో పార్టీ వేదికపైకి చేరుకున్న ప్రధాని మోడీకి కిషన్ రెడ్డి, బండి సంజయ్, సోయం బాపూరావ్, నలుగురు ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.

# గొర్రెల పథకం గోల్‌మాల్‌పై ఆరా

(మొదటి తరువాయి)

సేకరించినట్లు తెలుస్తోంది. ఆరు భోగస్ కంపెనీల పేరుతో పశుసంవర్ధక శాఖలో మొయినుద్దీన్ కాంట్రాక్ట్ తీసుకున్నాడు. నిధుల గోల్‌మాల్‌కు సంబంధించి పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చి విచారించనుంది. పశు సంవర్ధక శాఖలో కిందిస్థాయి ఉద్యోగులు సహకరించకుంటే అధికారులు.. వారికి చార్జి మెమోలు ఇచ్చినట్లు, ట్రాన్స్ఫర్లు చేయించినట్లు ఏసీబీ విచారణలో బయటపడింది.

# బయటపడ్డ జగన్ ఫ్యాక్షన్ ముసుగు

(మొదటి తరువాయి)

గురుబ్రహ్మం ఇళ్లపైకి పోలీసులను పంపి భయానక వాతావరణం సృష్టించారన్నారు. మరికొద్ది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడబోతున్న సమయంలో పోలీసులు.. జగన్ చేతిలో కీలుబొమ్మలుగా మారడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేయడమే అని వ్యాఖ్యలు చేశారు. సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే జోక్యం చేసుకొని జగన్ తొత్తులుగా మారిన కొంతమంది పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్‌కు ముందే ఆంధ్రప్రదేశ్‌లో అధికారపార్టీ అరాచకపర్వానికి తెరలేపిన నేపథ్యంలో ప్రత్యేక పరిశీలకులను పంపించాలన్నారు. అవసరమైతే కేంద్ర బలగాలను రంగంలోకి దించాల్సిందిగా కోరుతున్నట్లు లోకేష్ వెల్లడించారు.

# టీనేజర్‌కు అరుదైన క్యాన్సర్..

(మొదటి తరువాయి)

రావాలని సీఎం ఆకాక్షించారు. ' 18 ఏళ్ల పిన్న వయస్సులోనే నవీన్ బ్లడ్ క్యాన్సర్ సమస్యతో బాధపడుతున్నాడు. అతన్ని హైదరాబాద్లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. టెస్టులు చేసిన డాక్టర్లు.. చేయాల్సిన సర్జరీ ఆరోగ్య శ్రీ పరిధిలోకి రాదని.. నవీన్‌ను డిశ్చార్జ్ చేస్తామని అతడి పేరెంట్స్ చెప్పారు. బాధిత టీనేజర్ చాలా పేద కుటుంబానికి చెందినవాడు. ఈ క్యాన్సర్ ట్రీట్మెంట్‌కు ఖర్చు చేసే స్థోమత వారికి లేదు. ఆ కుటుంబం అంతా ఇప్పుడు నైరాశ్యంలో ఉంది. దాంతో రాష్ట్ర ప్రభుత్వం నవీన్‌కు ఆలస్యం లేకుండా చికిత్స అందించాలని వేడుకుంటున్నాం' అని సోషల్ మీడియాలో ఓ వ్యక్తి కోరారు. ఆస్పత్రిలో నవీన్ ఉన్న ఫోటోలను, కేసు ఫైళ్లను కూడా ఆ పోస్టుకు జత చేసి.. సీఎం రేవంత్ రెడ్డి, సీఎంవోను ట్యాగ్ చేశారు.కొద్ది గంటల్లోనే ఈ పోస్ట్ సీఎం రేవంత్ రెడ్డికి రీచ్ అయింది. వెంటనే కదిలిపోయిన సీఎం.. నవీన్‌కు ఎలాంటి ఆలస్యం లేకుండా చికిత్స అందేలా చూడాలిని అధికారులను ఆదేశించారు.

# తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం


(మొదటి తరువాయి)



– పింపాలకుట్టీ రైల్వే విద్యుద్దీకరణను జాతికి అంకితం చేశారు. మంచిర్యాల జిల్లా రామగుండంలోని ఎన్టీపీసీ రెండో థర్మల్ పవర్ యూనిట్‌ని ప్రారంభించారు. దేశంలో నేడు జరుగుతున్న అభివృద్ధికి ఆదిలాబాద్ ఓ ఉదాహరణగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. రామగుండం ఎన్టీపీసీ స్టేజ్ వన్ పవర్ ప్లాంట్‌ను జాతికి అంకింత చేసిన ప్రధాన మంత్రి వర్చువల్‌గా పలు శంకుస్థాపనలు చేశారు. ములుగు, బేలాలో రెండు జాతీయ రహదారులకు, ఆరు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన ప్రధాని తెలంగాణ ప్రజల కలల సాకారానికి కేంద్రం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలియజేశారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తవుతుందని... అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.అందుకే హైవేల నుంచి అన్ని విభాగాల్లో సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అందులో భాగంగా 56 వేల కోట్లు అభివృద్ధి పనులు చేపట్టామని తెలియజేశారు. ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయితేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని దాని ద్వారా దేశం బలపడుతోందని వివరించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన మోదీకి ఘన స్వాగతం పలికినట్టు రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వివిధ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసే వేదికపై మాట్లాడిన రేవంత్... మోదీని పెద్దన్నగా అభివర్ణించారు.. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ సహా చాలా రంగాల్లో వెనుకబడ్డామని తెలిపారు. కేంద్రంతో ఘర్షణపూరిత వైఖరితో ఉంటే రాష్ట్రం అభివృద్ధిలో వెనుబడుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి పెద్దన్నగా భావించి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని వేడుకున్నారు. పాలన విషయంలో, తెలంగాణ ప్రజల బాగోగుల విషయంలో తమకు ఎలాంటి భేషజాలు లేవని రేవంత్ అన్నారు. గుజరాత్‌లా అభివృద్ధి సాధించాలంటే తెలంగాణకు ప్రధానమంత్రి మోదీ సాయం కావాలని విజ్ఞప్తి చేశారు ప్రధానమంత్రి తమకు పెద్దన్న లాంటి వ్యక్తి అని విభజన చట్టంలోని చాలా విషయాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాంటి వాటిలో విద్యుత్ ఒకటని పేర్కొన్నారు. నాలుగువేల మెగావాట్లకు బందులు కేవలం 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించామని పేర్కొన్నారు. మిగిలిన వాటిని త్వరగా క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. భారత్ ఐదు ట్రిలియన్ ఎకానమిని సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి కంటోన్మెంట్‌లో రక్షణ శాఖ భూములు బదలాయించడం అభివృద్ధిలో మరో అడుగుగా అభివర్ణించారు. స్కైవేల నిర్మాణానికి ఎంతో సహకారిస్తుందన్నారు. అంతకు ముందు మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి...తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి కేంద్రం అనేక విధాలుగా సాయం చేస్తుందని తెలిపారు. భవిష్యత్‌లో కూడా అలాంటి సాయం అందుతుందని భరోసా ఇచ్చారు. అన్ని విధాలా తెలంగాణ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధానమంత్రికి ప్రజల తరుపున కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రామగుండంలో యూరియా కంపెనీని మోదీ ప్రారంభించారని తెలిపారు. వరంగల్‌లో వ్యాగన్ తయారీ కంపెనీకి శంకుస్థాపన చేశారన్నారు. రాష్ట్రంలో రూ.30 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు, తెలంగాణ నుంచి మూడు వందేభారత్ రైళ్లు ప్రారంభించారన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.రెండు రోజుల పర్యటన నిమితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ చేరుకున్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొనేందుకు ఆదిలాబాద్ వచ్చిన ప్రధానమంత్రికి తెలంగాణ గవర్నర్ తమిళిసై, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఇతర నేతలు స్వాగతం పలికారు. సోమవారం ఉదయం జిల్లాకు చేరుకున్న ప్రధానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన సభలో మోదీ పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రామగుండం ఎన్టీపీసీ పవర్ ప్లాంట్‌ను ప్రధాన మంత్రి జాతికి అంకితం చేశారు. ఒక ప్రధాన మంత్రి ఆదిలాబాద్‌కు రావడం 41 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి.

# రాష్ట్రాభివృద్ధిలో రాజీలేదు

(మొదటి తరువాయి)




. ఎన్టీపీసీకి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. 'మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి తెలంగాణకు వచ్చిన ప్రధానికి స్వాగతం.. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ ఉత్పత్తిలో వెనకబడ్డాం.. విభజన చట్టంలో 4 వేల మెగావాట్లకు బదులు 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించాం.. మిగిలిన 2,400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం సహకరించాలి' అని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరి ఉంటే రాష్ట్రాభివృద్ధికి ఆటంకమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదిలాబాద్‌లో వివిధ అభివృద్ధి పనులను సోమవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు గవర్నర్ తమిళిసై, సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంతో కలిసి ముందుకెళ్తామన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలన్నారు. ఎన్టీపీసీకి కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పారు. కంటోన్మెంట్ స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేసినందుకు ప్రధానికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. పెద్దన్నలా మోదీ సహకారం అందించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధిలో సహకరిస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజల తరఫున ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. ప్రాజెక్ట్‌లో మిగిలిన వాటికి అన్ని విధాలుగా సహకరిస్తాం. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి తెలంగాణకు వచ్చిన ప్రధానికి సాదర స్వాగతం. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ ఉత్పత్తిలో వెనుకబడ్డాం. కేంద్రంతో పదేపదే ఘర్షణాత్మకమైన వైఖరితో ఉంటే రాష్ట్ర అభివృద్ధి వెనుకబడు తుంది. రాష్ట్రాభివృద్ధి కార్యాచరణతో ముందుకెళ్తాం. మావైపు నుంచి ఎలాంటి భేషజాలు లేవు. గుజరాత్‌లా తెలంగాణ అభివృద్ధి చెందేందుకు మీ సహకారం కావాలి. ప్రధానమంత్రి అంటే మాకు పెద్దన్నలాంటివారు. విభజన చట్టంలో నాలుగువేల మెగావాట్లకు బదులు కేవలం 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించాం. దేశంలో ఐదు ట్రిలియన్ ఎకానమీ సాధనకు తెలంగాణ సహకరిస్తుంది. కంటోన్మెంట్ రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి బదలాయించారు. ఇది తెలంగాణ అభివృద్ధిలో కీలకమైన స్కైవేల నిర్మాణానికి ఇది ఉపయోగ పడుతుంది. ఆదిలాబాద్‌కు నీళ్లు ఇవ్వాలంటే తుమ్మిడిహట్టి నిర్మించాలి. దీని కోసం భూసేకరణకు కావాల్సిన పరిహారాన్ని తెలంగాణ ప్రభుత్వం చెల్లిస్తుంది. రాష్ట్ర అభివృద్ధికి సహకరించండని కోరారు.

# లంచం కేసుల్లో ఎంపిలు ఎమ్మెల్యేలకు షాక్

(మొదటి తరువాయి)



ంచలేమని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది. ఈ మేరకు 1998 నాటి తీర్పును న్యాయస్థానం కొట్టేసింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా అవినీతి కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. 2012లో రాజ్యసభ ఎన్నికల్లో ఆ పార్టీ శాసనసభ్యురాలు సీతా సోరెన్ ఒక పార్టీ అభ్యర్థికి ఓటు వేయడానికి లంచం పుచ్చుకుని మరొకరికి ఓటు వేశారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆమె తొలుత ఝార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తిరస్కరించడంతో సీతా సోరెన్ సుప్రీంకు వెళ్లారు. దీనిపై 2019లో అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు చట్టసభల్లో అవినీతికి పాల్పడినప్పుడు వారిపై చర్యలు తీసుకోవచ్చా లేదా వారికి రక్షణ ఉంటుందా అనే అంశం ఎంతో ప్రాముఖ్యమైనదని తెలిపింది. దాన్ని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది. అనంతరం ఈ కేసును చీఫ్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వం లోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారించింది. సభలో చేసే ప్రసంగాలు, అక్కడ వేసే ఓట్లపై ఎంపీలకు రాజ్యాంగపరమైన రక్షణ ఉంటుందని పీవీ నరసింహారావు వర్సెస్ సీబీఐ కేసులో 1998లో ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపింది. ఇందుకోసం ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. తాజాగా విస్తృత ధర్మాసనం విచారణ జరిపి కీలక తీర్పు వెలువరించింది. అవినీతికి పార్లమెంటరీ అధికారాల ద్వారా రక్షణ ఉండదని కోర్టు ఈ సందర్భంగా వెల్లడించింది. 1998లో ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని 105, 194 అధికరణలకు విరుద్ధంగా ఉందని పేర్కొంది. లంచం తీసుకోవడం అనే ఆరోపణలు ప్రజాజీవితంలో విశ్వసనీయతను దెబ్బతీస్తాయని తెలిపింది. 1993లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రభుత్వం అవిశ్వాసాన్ని ఎదుర్కొంది. ఆ సమయంలో జేఎంఎం ఎంపీగా ఉన్న శిబు సోరెన్ సహా ఇదే పార్టీకి చెందిన మరో నలుగురు ఎంపీలు లంచాలు తీసుకుని అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వీరి మద్దతుతో మైనార్టీలో ఉన్నప్పటికీ పీవీ ప్రభుత్వం గట్టెక్కింది. ఆ తర్వాత సోరెన్ సహా ఐదుగురు ఎంపీలపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసు సుప్రీంకోర్టుకు వెళ్లగా.. సోరెన్ బృందానికి ఊరట లభించింది. ప్రజాప్రతినిధులకు లంచం కేసుల విచారణ నుంచి మినహాయింపు నిస్తూ 1998లో అప్పటి ధర్మాసనం తీర్పు వెలువరించింది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రశ్నలకైనా, ఓటుకైనా లంచాలు తీసుకుంటే విచారణ ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేసింది. 1998లో పీవీ నరసింహారావు కేసులో ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ తాజాగా సరికొత్త తీర్పు ఇచ్చింది. చట్టసభల సభ్యుడు లంచం ఇవ్వడం ప్రజాజీవితంలో విశ్వసనీయతను దెబ్బతీస్తుందని, లంచాలు తీసుకోవడం నేరమని ఈ సందర్భంగా సుప్రీం కోర్టు పేర్కొంది. శాసన అధికారాల ఉద్దేశ్యం, లక్ష్యం తప్పనిసరిగా గుర్తుంచుకోవాలని ధర్మాసనం పేర్కొంది. అధికారాలు సమిష్టిగా చట్టసకు ఉంటాయని స్పష్టం చేసింది. ఆర్టికల్ 105/194 సభ్యులకు నిర్భయ వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తోందని తెలిపింది. అవినీతి, శాసనసభ్యుల లంచం భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య పనితీరును నాశనం చేస్తోందని తెలిపింది. రాజ్యసభ ఎన్నికల్లో ఓటు వేయడానికి లంచం తీసుకుంటున్న ఎమ్మెల్యేలు అవినీతి నిరోధక చట్టం కింద కూడా బాధ్యుల వుతారని సుప్రీంకోర్టు తెలిపింది.

జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# కేంద్రంలో గృహజ్యోతి (0) బిల్ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్

**-నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మీటరు కొట్టి 0 విద్యుత్తు బిల్లు అందజేత.**





తరంగాలు / మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గృహ జ్యోతి పథకం 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు (0) బిల్ పథకాన్ని ప్రారభించిన మహబూబాద్ శాసన సభ్యులు శ్రీ డాక్టర్ భూక్య మురళీ నాయక్ స్థానికంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ప్రసంగించారు కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటిల్లో 4వది గృహజ్యోతి పథకం. ద్వారా 200యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క గారి ఆధ్వర్యంలో జరగటం చాలా సంతోషం.ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ పార్టీకి అందరూ చేయూతగా ఉండాలి.ఇప్పటికే 30వెల ఉద్యోగాల భర్తీకి చర్యలు కూడా సమాయత్తం అవుతుంది.లీకేజీ,ప్యాకేజి పేరుతో గత ప్రభుత్వం కాలయాపన చేసి నిరుద్యోగ తెలంగాణ గా రాష్ట్రాన్ని 10 ఏళ్ళు మోసం చేసింది.రాబోవు రోజుల్లో మిగిలిన 170000 ఉద్యోగాలు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది.మా మహబూబాద్ జిల్లాలో అత్యధికంగా గిరిజన, హరిజన కుటుంబాలకు ఈ గృహ జ్యోతి కార్యక్రమం ఒక గొప్ప అవకాశం వారి ఆర్థిక స్థితికి అండగా నిలుస్తున్న తరుణంలో ప్రభుత్వానికి మహబూబాద్ జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉచిత విద్యుత్తు సరఫరా నేపథ్యంలో ప్రజలు అందరు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజాపాలన లో దరఖాస్తు పెట్టుకున్న 32727 లబ్ధిదారులు ఈ పథకం అందితొంది. ఈ పక్రియ నిరంతరం కొనసాగే ప్రక్రియ. నిజమైన అర్హులైన లబ్ధిదారులు ఇప్పటికే దరఖాస్తు చేసుకొని వారి స్థానిక మండల కార్యలయంలో, మున్సిపాలిటీ పరిధిలో వారు కూడా మున్సిపల్ కార్యాలయంలో అప్లికేషన్ మళ్ళీ పెట్టుకోవాలి.గృహజ్యోతి పథకంలో ఇంట్లో కిరాయి ఉండే వాళ్ళు కూడా అర్హులే. దోచుపోవడమే ఒక పనిగా 10ఏళ్ళు అధికారం లో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు. ఉచిత విద్యుత్తు పట్ల ప్రజలు అవసరం ఉంటేనే తప్ప విద్యుత్తు ని దుర్వినియోగం చేయకూడదు. మిగులు బడ్జెట్ గా ఏర్పాటైన రాష్ట్రాన్ని గత పాలకులు అప్పుల ఊబిలో ఉంచారు. మన ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుంచి అన్ని శాఖలను ప్రక్షాళన చేస్తూ నిర్మణాత్మక తెలంగాణ లక్ష్యంగా ముందుగు వెళ్తుంది. మనకున్న వనరులని ఉపయోగిస్తూ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా లో నాటు బాంబుల కలకలం

**- అసంఘీక కార్యకలపాలకు కామారెడ్డి కేంద్ర బిందు !**
**- గుర్తు తెలియని పేలుడు పదార్థాలు పేలి మహిళకు తీవ్ర గాయాలు**



తరంగాలు / కామారెడ్డి జిల్లా :

నాటు బాంబు పేలి ఓ మహిళకు తీవ్ర గాయాల పాలైంది. ఆమె పరిస్థితి విషమంగా ఉంది. కామారెడ్డి జిల్లా లో నాటు బాంబుల కలకలం అసంఘీక కార్యకలపాలకు కామారెడ్డి కేంద్ర బిందుగా మారిందన డలంలో సందేహం లేదు ! గుర్తు తెలియని పేలుడు పదార్థాలు పేలి మహిళకు తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు వెల్లడించారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం, అన్నారం గ్రామానికి చెందిన శిరీష బర్త రవి కులం ఒడ్డెర స్వయంగా తన ఇంట్లో నే దాచి ఉంచిన పేలుడు పదార్థాలైన నాటుబాంబులు పేలి దండుగుల రవి భార్య శిరీషకు తీవ్రంగా గాయాలు అయినవి ఇల్లు ధ్వంసం అయినట్లు గ్రామస్తులు చెప్పారు. గాయాలపాలయైన శిరీష ను వెంటనే కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలిం చిన కుటుంబ సభ్యులు, శిరీష భర్త రవి అటవీ జంతువుల వేట కోసం నాటు బాంబులను తయారు చేసినవి దాచి ఉంచినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, దీంతో ఇంకా ఏమైనా పేలుడు పదార్థాలు ఉండవచ్చునని పోలీసులు నివాస ఇల్లుకు తాళం వేసి స్వాదీన పరుచుకున్నారు పోలీసులు అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న రామారెడ్డి పోలీసులు వివరించారు.

# ట్యాంక్ బండ్ పై వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు సీఎం హామీ




తరంగాలు పాలకుర్తి పాలకుర్తి మండల కేంద్రం లోని రాజీవ్ చౌరస్తాలో హైద్రాబాద్ లోని ట్యాక్ బండ్ పై వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని చెప్పిన సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ వారసులు, రజక సంఘం నాయకులు. ఈ సందర్భంగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదార్ మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, పోరాడిన వీరనారి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండి పై ఏర్పాటు చేస్తామని తెలిపినా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జలగం కుమార్, ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం, మండల అద్యక్షుడు చిట్యాల సమ్మయ్య, జిల్లా నాయకులు లొంక ఐలయ్య, మండల ఉపాధ్యక్షుడు గుమ్మడి రాజు, పాపయ్య, చిట్యాల శ్వేత, సంపత్, చిట్యాల ఎల్లయ్య, జ్యోతి, కొమురయ్య, చిలూరి సోమరాజు, చేలూరి అంజయ్య, చిట్యాల సాంబరాజు, గుమ్మడి రాజ, కొమురయ్య, మచ్చ సోమయ్య, గుడి కందుల రవి, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన తూర్పాటి పాండు

తరంగాలు/తొర్రూరు

తొర్రూరు డీఎస్పీగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన వి.సురేష్ ను సోమవారం ఆల్ ఇండియా బేడ బుడగ జంగాల సంఘం ప్రధాన కార్యదర్శి,దళిత రత్న డాక్టర్ తూర్పాటి పాండు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తూర్పాటి పాండు మాట్లాడుతూ గతంలో తొర్రూరు పట్టణంలో ఎస్సై గా, సీఐ గా పదవి బాధ్యతలు చేపట్టి శాంతిభద్రతలు పరిరక్షించడంలో ప్రముఖ పాత్ర పోషించి తొర్రూరు పట్టణానికి డీఎస్పీగా రావడం ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులు కావడం అభినందనీయమన్నారు. డీఎస్పీని సన్మానించిన వారిలో నాయకులు కిన్నెర గురువయ్య, తూర్పాటి సాయి ముఖేష్, తూర్పాటి భిక్షం, గంధం వెంకటేష్, కిన్నెర ముఖేష్,తూర్పాటి దీపు, తూర్పాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల హృదయాల్లో గృహజ్యోతి సామాన్యుల్లో వెల్లివిరిసిన ఆనందం



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా గ్యారంటీ హామీలను అమలు చేస్తుందని అందులో భాగంగా కారేపల్లి మండలంలోని విశ్వనాథపల్లి పంచాయతీ పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ నందు విద్యుత్ శాఖ ఏర్పాటుచేసిన గృహజ్యోతి ప్రారంభోత్సవానికి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా గృహ జ్యోతి పథకం కింద మంజూరు చేసిన 200 యూనిట్ ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తామని. సింగరేణి మండలంలో గృహజ్యోతి పథకం 9,000 కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే అమలులో ఉన్నటువంటి మహిళలకు ఉచితం బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రాష్ట్రంలో గల వివిధ పుణ్యక్షేత్రాలు దర్శించుకోవడం సులభంగా మారింది. తద్వారా దేవాలయాలకు ధర్మదాయ శాఖకు గతంలో కంటే మూడు రెట్లు పెరిగిందని నిరుపేదలకు సైతం రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి నిరుపేద ప్రజల్లో వెలుగులు నింపారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తూ. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలులోకి తీసుకొచ్చి ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తామన్నారు. ఈ క్రమంలోనే ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధి పెంపును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అదేవిధంగా 6 గ్యారంటీ లల్లో భాగంగా ఈనెల 11న పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోత్ జగన్, టిపిసిసి మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, మాజీ జెడ్పిటిసి బాణోత్ దేవ్లా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి టోనీ, సొసైటీ డైరెక్టర్ లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరోలాల్, నాయకులు బాణోత్ రాంమూర్తి, కడియాల సుధాకర్, వాంకుడొత్ గోపాల్, కుర్షం సత్యనారాయణ, మహిళ నాయకురాలు తోటకురిశోభారాణి, సీఐ తిరుపతి రెడ్డి, విద్యుత్ ఏఈ భూక్య విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 11 వరకు పోలీస్ యాక్ట్ అంక్షాలు యధావిధిగా అమలు

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మార్చి 11వ తేదీ వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ యధావిధిగా అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోలీస్ యాక్ట్, 2015 (యాక్ట్ నంబర్.3 2015) ఆం - సెక్షన్ 22(1) (ఎఫ్) సెక్షన్ 22 (3) హైదరాబాదు సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఎఫ్, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలుల్లో ఉన్నందున అనుమతి లేకుండా ఎలాంటి సభలు, ర్యాలీలకు, సమావేశాలు ,ఊరేగింపులు, డీజే లు నిర్వహించరాదని సూచించారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు .ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సిటీ పోలీసు యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. నివాస, వాణిజ్య ప్రాంతాలలో, బహిరంగ ప్రదేశాలలో పగటి, రాత్రి సమయాలలో పరిమితులకు మించి శబ్దాన్ని ఉత్పత్తి చేస్తున్న డీజే లతో ఊరేగింపులు చేస్తూ.. పిల్లలు, వృద్ధులు, రోగులు మరియు విద్యార్థులు, సాదారణ ప్రజలకు,తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్న డీజే లకు అనుమతి లేదని తెలిపారు.ఈ ఉత్తర్వును ఉల్లంఘించిన వారిపై మెట్రోపాలిటన్ సిటీ పోలీస్ యాక్ట్, 2016 ఐపిసి 188 మరియు యు/ఎస్ 76 శిక్షకు బాధ్యత వహిస్తారనీ కమీషనర్ తెలియజేశారు.

# సేవా తరుణికి కి అవార్డుల పంట



తరంగాలు/ తొర్రూరు

శారదా స్కూల్ యజమాని లైన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి రీజియన్ చైర్ పర్సన్ డాక్టర్ వేలూరి (తమ్మెర) శారద, తమ్మెర లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో రీజియన్ కాన్ఫరెన్స్ సమర్థ సేవ సమన్వయ ప్రాంతీయ సమ్మేళన ఆదివారం తొర్రూర్ లో గల బృందావన్ ఎస్టేట్ లో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సేవా తరుణి రీజియన్ ఫైవ్ లో ఫస్ట్ బెస్ట్ క్లబ్ గా మరియు ఫస్ట్ బెస్ట్ ప్రెసిడెంట్ గా వజిన పల్లి శైలజ, శ్రీనివాస్ ఫస్ట్ బెస్ట్ జోన్ చైర్ పర్సన్ గా డాక్టర్ ఎస్ నాగవాణి, బెస్ట్ సెక్రెటరీ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, బెస్ట్ ట్రెజరర్, స్పెషల్ బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్, గ్లోబల్ కాజ్ స్, 8 అవార్డ్స్, మరియు ఎల్సిఐఎఫ్ అవార్డ్స్ సేవాతరుణి కైవసం చేసుకుందన్నారు. అనంతరం సేవా తరుణి లయన్స్ క్లబ్ వారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# గంగా దేవమ్మ తల్లి జాతరలో పాల్గొన్నా సిద్ధార్థ



తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి మాడుగులపల్లి మండలం ఇసుక బావిగూడెం మరియు తోపుచెర్ల గ్రామ శివారులో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ గంగా దేవమ్మ తల్లి జాతర ఉమ్మడి గ్రామాల యాదవ సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.. ఈ జాతరకు బిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, నిమ్మల నవీన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, ఎంపీటీసీ కనకా రెడ్డి, అంజిరెడ్డి, సీతారాంరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి ,వల్లపు వీరన్న, ఐపీఎస్ వెంకన్న, సతీష్, శ్రీను, చంటి, సురేష్, యాదయ్య, అమృతారెడ్డి, సోములు, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## మండల సర్వ సభ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్



తరంగాలు-డోర్నకల్

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మున్సిపల్ ఆఫీసులో సర్వసభ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ శాసనసభ సభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ వివిధ శాఖలకు చెందిన మండల అధికారులతో మాట్లాడుతూ తాగునీటి సమస్య అయినా మిషన్ భగీరథ సమస్య రాకుండాఅధికారులతో సూచించారు.అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి 6 సిద్ధాంతాలు ప్రతి ఒక్క పేద కుటుంబానికి చెందేలా చూడాలి. అలాగే గృహ జ్యోతి 200 యూనిట్లు కరెంటు ఉచితం,500 రూపాయలు సిలిండర్ ప్రభుత్వ కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగింది. ఇందిరమ్మ కార్యక్రమం కూడా అతి త్వరలో కాబోతోంది. మండలంలో అధికారులు ఎలాంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



తరంగాలు/ డోర్నకల్

డోర్నకల్ మండలం బూరుగుపాడు గ్రామంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది..

## ఇంటింటికి చుక్కలు వేయాలి



తరంగాలు /నర్సింహులపేట

చిన్న పిల్లలు ఉన్న ప్రతి ఇంటికి తిరిగి పోలియో చుక్కలు వేయాలని స్టేట్ అబ్జర్వర్ శ్రీకాంత్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో రెండో రోజు నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద శాతం పోలియో చుక్కలు వేసే విధంగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి మురళీధర్, దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు చైతన్య,సిహెచ్ఓ బాలాజీ,హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాస్, సత్యనారాయణ,ఏఎన్ఎం ప్రసన్నకుమారి,ఆశాలు తదితరులు ఉన్నారు.

## ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ దుర్గ భవాని



పినపాక/తరంగాలు



పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 2వ రోజు పినపాక పీహెచ్ సీ వైద్యురాలు దుర్గా భవాని ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా మొదటి రోజు మండలంలోని అన్ని గ్రామాలలో పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలకు, ఇతర మండలాలను%శీ%డి వచ్చిన వారికి కూడా అందించనున్నట్లు తెలిపారు. మొదటి రోజు మార్చి 3 న జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో 1411 మంది లక్ష్యంలో భాగంగా 1360 మంది పిల్లలకు 96ృ3% అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాత్రి పగలు నిస్వార్థంతో విధులు నిర్వహిస్తున్న లైన్మెన్ లకు సెల్యూట్

**- కర్నాటి రమేష్**

తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి

విధ్యుత్ రంగం ఒక దేశ ఆర్థిక వ్యవస్థకు జీవనాదారం దేశ అబివృద్ధికి ప్రయాణం కావున ఇట్టి విద్యుత్ రంగంలో "శక్తిమాన్ గా నిస్వార్ధ సెవలు అందిస్తున్న విద్యుత్ రంగ లైన్ మెన్ లకు "జాతీయ లైన్ మెన్ దినోత్సవంగా మార్చి 4 వ తేదీని ప్రకటించడం జరిగింది ఇట్టి జాతీయ లైన్ మెన్ దినోత్సవ సందర్భంగా లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ మరియు రైస్ మిల్లర్స్ అసోషియేషన్ మిర్యాలగూడ సంయుక్త ఆధ్వర్యంలో శ్యాలువాలుతో సన్మానించడం జరిగింది.. లైన్స్ క్లబ్ అధ్యక్షులు కర్నాటి రమేష్ మిల్లర్స్ అసోసియేషన్ బోగవెల్లి వెంకటరమణ ఉపాధ్యక్షులు గంట సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేయుచున్న లైన్మెన్ లందరికీ జాతీయ లైన్మెన్ల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు కరెంట్ సంస్థలో 24 గంటలు రాత్రి అనకా పగలు అనక వారి ప్రాణాలు అడ్డుపెట్టి కరెంటు ఇవ్వడం జరుగుతున్నది వీరికి ఎంత సన్మానాలు చేసినా ఎంత ప్రోత్సాహాలు ఇచ్చిన వీరి సేవలు మరువలేనివి లైన్మెన్ల జాతీయ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ అసోసియేషన్ బిల్డింగ్ లో ఘనంగా సన్మానం చేయటం మేము అదృష్టంగా భావిస్తున్నాం ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు రోజుల్లో కూడా నిర్వహిస్తామని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు మారం శ్రీనివాస్ లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్లు



సోమాచారి, లైన్ స్పెక్టర్ రామచందర్, శ్రీరాములు, మోతిలాల్, జనార్ధన్, సీతారాములు, నరేందర్ రెడ్డి, శ్రీధర్, చాంద్ పాషా, ఆంజనేయులు, వెంకటేశ్వరరావు, ఆవుల కృష్ణ, గాలిబ్, సురేందర్ రెడ్డి, వెంకటరత్నం, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు,

# సామాన్య వ్యక్తి ల బెల్టు షాపులోకి తహసిల్దార్

**-బెల్ట్ షాపులపై ఉక్కుపాదం**

పినపాక/తరంగాలు

అతి సామాన్యమైన వ్యక్తిలా ఓ మండల తహసిల్దార్ బెల్టు షాపులోకి వెళ్లారు. అది కూడా లుంగీ కట్టుకొని పాత చొక్కా వేసుకొని ఎవరు గుర్తుపట్టని విధంగా బెల్టు షాపులోకి వెళ్ళాడు. ఆ బెల్ట్ షాప్ పై ఆకస్మికంగా దాడి చేసి హెచ్చరికలు జారీ చేశారు. దీనికి కారణం లేకపోలేదు బాలికల వసతి గృహానికి దగ్గరగా ఆ బెల్ట్ షాపులు ఉండడమే కారణం ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కారకగూడెం మండలం బట్టుపల్లి ప్రధాన రహదారి పక్కన బెల్ట్ షాపులు ఉన్నాయి. ఆ బెల్ట్ షాపులకు కొంత దూరంలోనే కస్తూర్బా గాంధీ విద్యాలయం కేజీబీవీ ఉంది. బెల్ట్ షాపుల మూలంగా ఆ విద్యాలయంలో ఉన్న బాలికల చదువుకు అంతరాయం కలుగుతుందని పలుమార్లు బాలికల పేరెంట్స్ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదు. ఈ నేపథ్యంలో కరకగూడెం మండలం తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన కే నాగప్రసాద్ ఆదివారం రాత్రి కస్తూరిబా గాంధీ విశ్వవిద్యాలయం , చిరుమళ్ళ ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు సమాచారం ఈ క్రమంలోనే ఆయా పాఠశాలల సమీపంలో బెల్ట్ షాపులు యదేచ్ఛగా అర్ధరాత్రి వరకు నడుస్తున్నాయని గమనించిన తహసిల్దార్ కే నాగప్రసాద్ ఆయా బెల్ట్ షాపులకు వెళ్లి రైడ్ నిర్వహించారు. బెల్ట్ షాపుల మూలంగా ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు పడుతున్న అవస్థలను ప్రభుత్వం జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. వసతిగృహం సమీపంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఒక తహసిల్దార్ ఎవరు గుర్తుపట్టని విధంగా సామాన్యమైన వ్యక్తి ల వచ్చి వసతి గృహం లను తనిఖీ చేయడం తో పాటు వాటికి సమీపంలోని బెల్ట్



షాపులపై కొరడా జులిపించిన తహసిల్దార్ కే నాగప్రసాద్ ను ఆయా ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు తల్లిదండ్రులు మండల ప్రజలు అభినందించారు.

## భూములు కోల్పోయిన కుటుంబాలకు ఉద్యోగం కల్పించాలి

**-సామాజిక కార్యకర్త కర్నె రవి**



పినపాక/తరంగాలు

భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణి ఓపెన్ కాస్ట్ లో భూములు కోల్పోతున్న కుటుంబాలకు ఉద్యోగం కల్పించాలని లాయర్ సామాజిక కార్యకర్త కర్నె రవి డిమాండ్ చేశారు. సోమవారం మణుగూరు మండలం రామానుజవరం గ్రామపంచాయతీలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభలో పాల్గొని మాట్లాడారు.

సింగరేణి ఓపెన్ కాస్టో భాగంగా రామానుజవరం రెవిన్యూ పరిధిలో గల రైతులు 813 ఎకరాల భూములు కోల్పోతున్నారని అన్నారు. రైతులకు జీవనాధారమైనటువంటి భూములు కోల్పోతున్నారని, రైతులకు నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ లో మాదిరిగా ఉద్యోగాలు, సింగరేణి సంస్థ లో కూడా అవకాశము కల్పించాలని లేనియెడల రైతులు భూములు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఉద్యోగం ఇచ్చే విషయంలో అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు.

## మండలంలో నెలకొన్న ప్రధానమైన సమస్యలు పరిష్కరించాలి

**- సిపిఎం, టిడిపి**



పినపాక/తరంగాలు

కరకగూడెం మండలంలో నెలకొన్న ప్రధానమైన సమస్యలు పరిష్కరించాలని సిపిఎం టిడిపి పార్టీల ఆధ్వర్యంలో తాసిల్దార్ నాగ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు కొమరం కాంతారావు సిరిశెట్టి కమలాకర్ లు వారు మాట్లాడుతూ మండలంలో ఆధార్ కేంద్రం లేకపోవటంతో దూర ప్రాంతాలకు వెళ్లలేక ఈనాటికీ సగం మంది కూడా ఆధార్ అప్డేట్ చేయించుకోలేదని తక్షణమే ఆధార్ సెంటర్ మంజూరి చేసేలా చర్యలు తీసుకోవాలని మండలంలో అనేక గ్రామాలు వేసవికాలం దృష్ట్యా తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయని మిషన్ భగీరథ పనులు కూడా చాలా కాలనీల్లో అసంపూర్ణంగానే ఉన్నాయని తక్షణమే తాగునీటి ఎద్దడిని నివారించేలా చర్యలు తీసుకోవాలని మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మించేందుకు తగిన కృషి చేయగలరని పూర్తి ఏజెన్సీ ప్రాంతం కావడంతో విద్య, వైద్య రంగంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి ప్రజలకు అందుబాటులోకి అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలో నెలకొన్న ప్రధానమైన సమస్యలను తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లగలరని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చెర్పసత్యం పాల్గొన్నారు.

# క్రీడలతోనే నూతన ఉత్తేజం కలుగుతుంది

**-త్వరలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేస్తాం**

**- క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం**

పినపాక/తరంగాలు

క్రీడలతో నూతన ఉత్తేజం కలుగుతుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను సోమవారం గోపాలరావుపేట గ్రామంలో గల గ్రౌండ్ వద్ద ఆయన ప్రారంభించారు. కొద్దిసేపు క్రికెట్ ఆటను ఆడి అలరించారు. స్థానిక సీఐ కరుణాకర్ బౌలింగ్ చేయగా ఎమ్మెల్యే పాయం బ్యాటింగ్ చేసి అలరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్యం ఎంతో బిజీగా ఉంటూ ప్రజల శ్రేయస్సు కొరకు వార్తలు సేకరిస్తూ ఉంటారని, అలాంటి సందర్భాల్లో క్రికెట్ నిర్వహించడం వారిని నూతన ఉత్తేజపరచడమే అన్నారు. క్రిడలలో గెలుపు ఓవటములు సహజమని, గెలుపును స్ఫూర్తిగా తీసుకుని క్రీడలలో ముందుకు వెళ్లాలన్నారు. జర్నలిస్టుల సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలియజేస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు సైతం త్వరలో అందజేస్తామని తెలిపారు. గతంలో పినపాక నియోజకవర్గంలో ఇంటి స్థలాలు ఇచ్చిన ఘనత తనదే అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లును సైతం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కొనసా ఆనంద్,గంగిరెడ్డి వెంకట రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, ఉడుముల రవీందర్ రెడ్డి, అర్జున్,బండారు సాంబ, శ్రీనివాస రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు గోగ్గల నాగేశ్వరరావు , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రెస్ క్లబ్ సభ్యులు బిల్లా నాగేందర్, బూర శంకర్, సనప భరత్, కీసర సుధాకర్ రెడ్డి, తదితర జర్నలిస్టులు,తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భద్రాద్రి కొత్తగూడెం తరంగాలు

కొత్తగూడెంలో 9 ఇంక్లిన్ గౌతంపూర్ జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు 1987-1988 పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం విద్యానగర్ ఏవి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి వివిధ జిల్లాల నుండి పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో హాజరై ఆనందంతో రోజంతా గడపడం జరిగింది. ఈ సందర్భంగా ఆనాటి స్కూల్ ఉపాధ్యాయులను ప్రభాకర్ ఆచార్య సార్ లు రావడం జరిగింది ఈ సందర్భంగా వారిని ఘనంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించి వారి వద్ద ఆశీర్వాదాలు తీసుకున్న పూర్వ విద్యార్థులు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాడు క్రమశిక్షణతో ఉంచడం వల్ల నేడు చాలామంది ప్రయోజకులు అయ్యారని నేడు అపరిస్థితి లేదని ఉపాధ్యాయుడు తిట్టిన కొట్టిన తల్లిదండ్రులు వారిని కొట్టడానికి వస్తున్నారని ఇటువంటి పరిస్థితుల్లో యువత చెడు మార్గం వైపు ఆకర్షితులవుతారని స్కూల్లో ఉపాధ్యాయుడి భయం ఉంటే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలైపోతున్నారని దీనికి అంతటికి కారణం తల్లిదండ్రులు అతిగారబం వల్లేనని పిల్లలు ఉపాధ్యాయిని భయము లేక తల్లిదండ్రుల అతి ప్రేమతో చెడు మార్గాలలో పయనిస్తున్నారని వారు అన్నారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ చాలా సంవత్సరంల తర్వాత అందరం కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది మా విద్యార్థులలో నలుగురు మరణించడం మాకు బాధ కలిగించిందని వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఒక నిమిషం వారిని స్మరిస్తూ మౌనం పాటించడం జరిగిందని అనంతరం నిర్వాహకులుగా ముందు నిలబడిన అందరినీ ఒకటిగా చేసిన దొంగరి రాంబాబు లింగ లను సన్మానించిన స్నేహితులు. అందరినీ ఒకటిగా చేసి ఖర్చుకు వెనకాడకుండా పనులన్నీ దగ్గర ఉండి నిర్వహిస్తూ ఆట పాటతో ఆనందంగా ఒకరోజు గడపడానికి అవకాశం కల్పించిన స్నేహితులకు కృతజ్ఞతలు తెలియజేసిన పూర్వ విద్యార్థులు. ఇదేవిధంగా ప్రతి సంవత్సరము ఒకరోజు అందరం కలుసుకొని ఆనందంగా గడుపుదామని వారు అందరిని కోరినారు.



# గృహజ్యోతి పథకం 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును ప్రారంభించిన మంత్రి పొంగులేటి

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి కూసుమంచి మండలం గురువాయిగూడెం లో గృహజ్యోతి పథకం క్రింద చీమల సుధాకర్ రెడ్డి, చీమల వెంకట్ రెడ్డిల ఇండ్లకు వెళ్లి జీరో బిల్ ప్రారంభించి అందించారు. ఈ సందర్భంగ మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, అభయహస్తం క్రింద 6 గ్యారంటీలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద పేదవాని వైద్యానికి రూ. 10 లక్షల ఉచిత వైద్యం అందిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇప్పటికే 18 కోట్ల ఆడబిడ్డలు బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారన్నారు. 4 రోజుల క్రితం మరో 2 గ్యారంటీలు ప్రకటించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరంట్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ నెల 11న మరో గ్యారెంటీ ఇందిరమ్మ ఇండ్లను సీఎం భద్రాచలం రాములవారి సన్నిధిలో ప్రారంభిస్తారన్నారు. ప్రతి నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. త్వరలోనే తెల్ల రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమం చేపడతామన్నారు. ఆడబిడ్డలకు రూ. 2500 ల భరోసా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన అన్నారు. 82 రోజుల్లోనే 25200 ఉద్యోగాల నియామకం చేసినట్లు, మెగా డిఎస్సి చేపట్టి, 11062 ఉద్యోగాలు టీఎస్ పిఎస్సి ద్వారా భర్తీ చేయనున్నట్లు ఆయన అన్నారు. గ్రూప్ 1, 2, 3, 4 ల ద్వారా వేలాది ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీ అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ప్రజల కోరికలు వందకు వంద శాతం తీరుస్తామన్నారు. ఉద్యోగస్తులకు 5వ తారీకులోపే జీతాలు వారి ఖాతాల్లో జమచేస్తున్నామన్నారు. అంతకుముందు మంత్రి గురువాయిగూడెం గ్రామంలో రూ. 7 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో త్వరలో తెల్ల కల్లు



తరంగాలు /మహబూబ్ నగర్

రాష్ట్రంలో రానున్న రోజుల్లో 'కల్లు బార్లు' ఏర్పా టు చేసే దిశగా తమ ప్రభుత్వం కార్యాచరణ రూపొంది స్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. గౌడ సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళ నం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత కాలానుగుణంగా కులవృత్తులు మారుతున్నా యని, అన్ని రకాల వ్యాపా రాల తీరు మారుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో అనాదిగా వస్తున్న కల్లుగీత వృత్తి నేడు కనుమరుగు అవుతుందని ఈ వృత్తిని కాపాడాల్సి అవసరం ఉందన్నారు. గీత కార్మికుల వృత్తిని కూడా ఆధునికీకరించాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. అందులో భాగంగా కల్తీ కల్లు లేకుండా గౌరవప్రదంగా విక్రయించే దిశగా ప్రభుత్వ పరంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉందని, దీనివల్ల ఎంతోమందికి మేలు చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. సర్వాయి పాపన్న విగ్రహం ట్యాంక్‌బండపై ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళ నంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, పలువురు ఎంఎల్ఎలు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి, మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై ని కలిసిన ఎంపీటీసీలు

తరంగాలు /సంగెం

సంగెం మండలానికి నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ ను మర్యాద పూర్వకంగా మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు కందగట్ల నరహరి ఆధ్వర్యంలో ఎంపీటీసీల బృందం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, మెట్టుపల్లి మల్లయ్య, నరసింహస్వామి, జనగాం పద్మ శ్రీనివాస్ గౌడ్, ప్రచూర్ణ భాస్కర్ రెడ్డి, దుర్గారావు, పావని యుగంధర్, రజిత రాజు, కట్ల సుమలత నరేష్, మాజీ సర్పంచ్ బానోతు రవి, బిక్షపతి మాజీ కో-ఆప్షన్ మెంబర్ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.



# తల్లి ప్రాణం నిలబెట్టుకోవాలని తనయుడి తపన

తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:
హనుమకొండ భీమారంలో నివసించే శివ పేద కుటుంబంలో జన్మించడమే అతడికి శాపం అయింది. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయాడు. తన తల్లికి చేయూతగా ఉంటూ డిగ్రీ పూర్తి చేశాడు. కష్టాలను అధిగమిస్తూ చెల్లి పెళ్లి చేశాడు. అనారోగ్యంతో అవస్త పడుతున్న తల్లిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నాడు. అకస్మాత్తుగా వ్యాధి తిరగబడింది గుండె జబ్బు తీవ్రమైంది వీలైనంత తొందరలో ఆమెకు గుండె శస్త్ర చేయాలని డాక్టర్లు చెప్పినారు. అందుకుగాను 15 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపినారు. తాము పేదవారు అయినందున ఆరోగ్యశ్రీ వర్తిస్తుంది తల్లికి చికిత్స చేయించవచ్చు అనుకున్నాడు ఇన్ని రోజులు శివ. కానీ ఈ శస్త్ర చికిత్స ఆరోగ్యశ్రీలోకి వర్తించదని తెలిసి కృంగిపోయి ఎందరో నేతలను, మిత్రులను బంధువులను కలిసినాడు. సాయం చేయమని వేడుకున్నాడు. మనసున్న మారాజులు కొందరు ఆర్థిక సాయం చేసినారు, మరికొందరు అండగా నిలిచినారు. ఏదేమైనా తన తల్లి ప్రాణాలను కాపాడుకోవాలని సంకల్పంతో తాను ముందుకు వెళు తున్నాడు. తనకున్న ద్విచక్ర వాహనానికి తన తల్లి ప్రాణాలు కాపాడడానికి ఒక్కొక్కరూ 100 రూపాయల సాయం చేసినా చాలు అంటూ, 15,000 మంది తలా 100 రూపాయల సహాయం అందించినట్లయితే చాలు అంటూ, అధికంగా సాయం అందించిన వారి ఆ వ్యాపార సంస్థల లోగోలను ప్రచురించుకొని, తన ద్విచక్ర వాహనానికి అమర్చుకున్న బోర్డుపై వారి సంస్థ లోగోను అతికించుకొని తిరుగుతానని వాళ్ల మేలు మర్చిపోనని వీధి వీధి తిరుగుతున్నాడు. సాంఘిక ప్రచార మాధ్యమం నిర్వహిస్తున్న వారిని సంప్రదిస్తున్నాడు. విద్యాసంస్థలను, పత్రిక సంస్థలను సంప్రదిస్తూ రాష్ట్రమంతటా తిరుగుతూ వరంగల్ సుమన్ టీవీ వారిని సంప్రదించగా సుమన్ టీవీ



వారు దానికి తల్లి కోసం తనయుడు తపన చూసి కథనాన్ని ప్రసారం చేయగా మానవత దృక్పథంతో "మనం" స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు టీం లైన్ ఇన్ఫ్రా డైరెక్టర్ రమణ రెడ్డి స్పందించి 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ సందర్భంగా మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఒకరి 15 లక్షలు ఇవ్వాలంటే కష్టమైన పనే అయినప్పటికీ తల ఒక 100 రూపాయలు ఇవ్వడం సులువైన మార్గం అన్నారు. శివ ఎంచుకున్న మార్గం సరైనదేనని తన తల్లి నల్ల పద్మ కోసం పడుతున్న తపన చూసి తమకు సహాయం చేయాలనిపించిందని ఇతరులకు కూడా ఈ విషయం చేరవేయనున్నట్లు వీలైనంతవరకు తమకు తెలిసిన వారితో సాయం చేయించడానికి ప్రయత్నిస్తామన్నారు. మరియు టీం లైన్ ఇన్ఫ్రా డైరెక్టర్ రమణారెడ్డి గారు మాట్లాడుతూ నిరుద్యోగి శివకి కష్టకాలంలో అండగా నిలవడమే కాకుండా తన తల్లి ఆయురారోగ్యాలతో తిరిగి వచ్చినాక తమ సంస్థలో అతనికి ఉద్యోగం కూడా కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గోళ్ళ రాజేంద్రప్రసాద్ గడ్డం రాకేష్, తక్కల్లపల్లి వేణుగోపాల్, టీం లైన్ రమణారెడ్డి, గుండా సంతోష్, గండి శ్రీధర్, ఏ.వి సాగర్, నాగరాజు, రాజేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు. శివ తన మాతృమూర్తికి సహాయం చేయదలచిన వారు తన ఫోన్ నెంబర్ 8465805095 కి గూగుల్ పే కానీ, ఫోన్ పే కానీ ఫోన్ పే కానీ చేయవచు అని తెలియజేసాడు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు ఎస్సై జి.సతీష్



తరంగాలు /నరసింహుల పేట

నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నరసింహుల పేట మండల ఎస్సై జి. సతీష్ హెచ్చరించారు. మహబూబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని పలు గ్రామాలలో అకేరు వాగు విస్తరించి ఉంది. ఈ వాగు పరిహాహక గ్రామాలైన జయపురం, కౌసల్యదీవిపల్లి బ్రిడ్జి ప్రాంతాలలో ఏర్పాటు చేయబడి ఉన్న ఇటుక బట్టీల వద్ద ఏటిలోకి వాహనాలు ప్రయాణించడానికి అనువుగా మార్గాలు ఏర్పాటు చేసుకొని ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్నా నాలుగు ట్రాక్టర్లను స్వాధీన పరుచుకొని స్టేషన్ కు తరలించినట్లుగా ఎస్ఐ తెలిపారు. ఇట్టి ట్రాక్టర్లను కౌసల్య దేవి పల్లి, బొజ్జన్న పేట,నెల్లికుదురు గ్రామాలకు చెందిన వాహనాలుగా ప్రాథమికంగా గుర్తించమని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లుగా తెలిపారు.






## ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ అన్నమనేని అప్పారావు




తరంగాలు/వర్ధన్నపేట:
వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఎంపీడీవో వెంకటరమణ అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమాన్ని ఎంపీపీ అన్నమనేని అప్పారావు ప్రారంభించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులు సమర్పించిన వారు ఏదైనా లోపాలు ఉన్నట్లయితే సరి చేసుకోవడానికి వీలుగా ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మరి ఎవరైనా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలనుకునే వారికి వీలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెల్లం కాంగ్రెస్‌లో చేరడం ఖాయమేనా

**తరంగాలు -హైదరాబాద్:**
బీఆర్ఎస్ కు చెందిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఇలా ఆయన సీఎంను కలవడం ఇది రెండోసారి. తాజాగా కుటుంబసభ్యులతో సహా వెళ్లి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. వారితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూడా ఉన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలంటూ ఓ వినతిపత్రాన్ని రేవంత్ రెడ్డికి తెల్లం వెంకట్రావు అందజేశారు. గతంలో గులాబీ పార్టీలోనే ఉన్న తెల్లం వెంకట్రావు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రస్తుత రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. కానీ, కాంగ్రెస్‌లో ఆయనకు సీటు దక్కలేదు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరి టికెట్ దక్కించుకొని గెలిచారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ నియోకవర్గాలు ఉండగా.. భద్రాచలంలో మాత్రమే బీఆర్ఎస్ విజయం సాధించింది.కొంతకాలంగా ఈ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ లో చేరబోతున్నారని ప్రచారం జరుగుతోంది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డిని రెండోసారి కలవడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. పార్లమెంటు ఎన్నికల వేళ అధికార కాంగ్రెస్ పార్టీలోకి ఇప్పటికే ఇతర పార్టీల నుంచి చేరికలు ప్రారంభం అయ్యాయి. తాజాగా అందుకే తెల్లం వెంకట్రావు కూడా హైదరాబాద్‌లో సీఎంను కలిసి చర్చలు జరిపినట్లు భావిస్తున్నారు.



# రామేశ్వరం కేసులో ఎన్ఐఏ విచారణ

**-బ్రాండ్ బెంగులూరును దెబ్బతీయొద్దన్న సిఎం**

**తరంగాలు న్యూఢిల్లీ,**
బెంగళూర్ వైట్ ఫీల్డ్‌లో బిజీగా ఉండే రామేశ్వరం కేఫ్ వద్ద ఇటీవల జరిగిన బ్లాస్ట్‌తో ఒక్కసారిగా కలకలం రేగింది. పేలుడు జరిగిన వ్యక్తి కోసం పోలీసు బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. సీసీటీవీ ఫుటేజీలో ఓ వ్యక్తిని గుర్తించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయం ఆధారంగా అతనిని గుర్తిస్తామని పోలీసులు ప్రకటించారు. ఐఈడీ బాంబ్ పేలడం, బెంగళూర్ నడిబొడ్డున ఘటన జరగడంతో జాతీయ భద్రతా సంస్థ రంగంలోకి దిగింది. కేంద్ర హోం శాఖ ఆదేశాలతో ఎన్ఐఏ అధికారులు విచారణ ప్రారంభించారు. రామేశ్వరం కేఫ్ పేలుడుపై సర్వత్రా చర్చ జరుగుతోంది. పేలుడు ఘటనను సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు విచారిస్తున్నారు. పేలుడు ఘటన విచారణను ఎన్ఐఏకు అప్పగించే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆదివారం నాడు ప్రకటన చేశారు. ఆ వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించింది. పేలుడు ఘటనను ఎన్ఐఏకు ఇస్తూ కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీచేసింది. మార్చి 1వ తేదీ శుక్రవారం నాడు రామేశ్వరం కేఫ్ వద్ద పేలుడు జరిగింది. ఓ వ్యక్తి వచ్చి టిఫిన్ ఆర్డర్ చేశాడు. ఫుడ్ తీసుకొని టేబుల్ వద్దకొచ్చాడు. అక్కడ టిఫిన్, బ్యాగ్ వదిలి




వెళ్లాడు. ఆ తర్వాతే పేలుడు జరిగింది. సీసీటీవీ ఫుటేజీ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొట్టింది. బ్రాండ్ బెంగళూరుని బాంబు బెంగళూరుగా మార్చారని, రామేశ్వరం కేఫ్ బాంబు పేలుడు కేసుని జాతీయ దర్యాప్తు సంస్థకు అప్పగించాలని బీజేపీ చేసిన వ్యాఖ్యలపై సీఎం సిద్ధరామయ్య తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై ప్రస్తుతం సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు జరుపుతోందని.. అవసరమైతే ఈ కేసుని ఎన్ఐఏకు అప్పగించే అంశాన్ని తమ ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు. బాంబు పేలుడు లాంటివి చిన్న ఘటనలు కావని.. ఇలాంటి వాటిపై రాజకీయ ప్రేరేపిత ప్రకటనలు చేయడం బీజేపీ మానుకోవాలని గట్టిగా సూచించారు. బ్రాండ్ బెంగళూరుని బాంబు బెంగళూరుగా మార్చారని బీజేపీ చేసిన ఆరోపణలపై సీఎం సిద్ధరామయ్య స్పందిస్తూ.. 'బీజేపీ హయాంలో నాలుగు బాంబు పేలుళ్ల ఘటనలు చోటు చేసుకున్నాయి. మరి దాన్ని ఏమని పిలవాలి? మంగళూరు కుక్కర్ పేలుడు జరిగినప్పుడు ఎవరు అధికారంలో ఉన్నారు? మల్లేశ్వరంలోని బీజేపీ కార్యాలయం ముందే పేలుడు సంభవించినప్పుడు, ఎవరు పాలిస్తున్నారు? అని విరుచుకుపడ్డారు. తాను బాంబు పేలుడు ఘటనకు మద్దతివ్వడడం లేదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కానీ.. దీనిపై బీజేపీ రాజకీయాలు చేయడం మానెయ్యాలని ఉద్ఘాటించారు. బాంబు పేలుడు వంటివి సిల్లీ ఘటనలు కావని, ఇలాంటి సంఘటనలపై ప్రభుత్వాలు ఎప్పుడూ సీరియస్‌గానే చర్యలు తీసుకున్నాయని.. ప్రజల భద్రత చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు. ఇదే సమయంలో.. తన రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ కర్ణాటక ప్రతిష్టను దిగజార్చిందని డిప్యూటీ సీఎం శివకుమార్ కూడా మండిపడ్డారు. రాజకీయ మైలేజ్ పొందడం కోసం ఈ అంశాన్ని బీజేపీ వాడుకుంటోందని.. ఈ క్రమంలో బెంగళూరుతోపాటు కర్ణాటక ప్రతిష్టను దిగజార్చుతోందని ధ్వజమెత్తారు. బీజేపీ హయాంలో జరిగిన ఘటనల్ని వాళు మరిచిపోయి ఉండొచ్చని, అయితే వాటిపై రాజకీయాలు చేయడం తనకు ఇష్టం లేదని అన్నారు. ఇలాంటి సమయాల్లో వారు దేశ ఐక్యత, సమగ్రత, శాంతి గురించి తెలుసుకోవాలని అన్నారు. బీజేపీ నాయకులకు ప్రాథమిక అవగాహన లేదని.. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వారెవరూ 'బాంబు బెంగళూరు' వంటి మాటలు మాట్లాడరని కౌంటర్ ఇచ్చారు.

# వేగంగా వచ్చి చెట్టును ఢీకొన్న కారు

**-ముగ్గురు చిన్నారులతో పాటు ఐదుగురు మృతి**

**తరంగాలు-వనపర్తి**
రోడ్డు ప్రమాదాలు ఎన్నో కుటుంబాలను శోకసంద్రంలో ముంచుతున్నాయి. ప్రమాదాల్లో అభం శుభం తెలియని చిన్నారులు కూడా మృత్యువాత చెందుతున్నారు. తాజాగా వనపర్తి జిల్లా కొత్తకోట వద్ద సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు సహా ఐదుగురు మృత్యువాత చెందారు. సోమవారం తెల్లవారుజామున కొత్తకోట వద్ద జాతీయ రహదారిపై వేగంగా దూసుకొచ్చిన ఓ కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు మృతి చెందారు. ఇదే కారులో ప్రయాణం సాగిస్తున్న మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద ఘటన తెలిసిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని సహాయ




సహకారాలను అందించారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. తీవ్రంగా గాయపడిన వారిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదానికి నిద్ర మత్తు, అతివేగమే కారణంగా తెలుస్తోంది. పోలీసులు కూడా ప్రాథమికంగా ఇదే నిర్ధారించారు. బళ్లారి నుంచి హైదరాబాదుకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ధ్రువీకరించారు. కారును నడుపుతున్న వ్యక్తి అత్యంత వేగంగా నడపడంతోపాటు నిద్రమత్తు వల్ల చెట్టును ఢీ కొట్టినట్లు పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. ఈ ఘటనలో మృతి చెందిన వారిలో వాసి (1), బుష్రా (2), మరియా (4), ఫాతిమా (50), అబ్దుల్ రెహమాన్ (30) గా గుర్తించారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కావడంతో క్షతగాత్రులను, మృత్యదేహాలను బయటకు తీసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించారు. ప్రమాదానికి గురైన వ్యక్తిగా ఎర్టిగా కారులో 13 మంది ప్రయాణిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గతంలోనూ ఈ మార్గంలో ఉదయం 2.30 నుంచి ఐదు గంటల మధ్య అనేక ప్రమాదాలు జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. ఇకపోతే వనపర్తి ఆసుపత్రిలో చేర్చిన ఎనిమిది మందిలోనూ కొందరు పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. మృతి చెందిన వారి స్వస్థలం ఇతర వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు వాటికి సంబంధించిన సమాచారాన్ని సేకరించే పనిలో ఉన్నారు.

# ఉచిత గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన :ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.





**తరంగాలు వరంగల్ జిల్లా:**
పాలకుర్తి నియోజకవర్గం, రాయపర్తి మండలం,మైలారం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత గృహజ్యోతి విద్యుత్ పథకాన్ని అధికారులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం తక్కువ సమయంలోనే ప్రజలకు ఉపయోగపడే పథకాలను అవిష్కరిస్తున్నామని, కాంగ్రెస్ ప్రబుత్వ హయాంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు.అనంతరం స్థానికంగా ఉన్నవారి సమస్యలు విని పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు,పార్టీ ముఖ్యనాయకులు,యూత్ నాయకులు, అధికారులు, తదితరులు,పాల్గొన్నారు.

# పనిమనిషే కిడ్నాపర్

**-చేరిన రెండ్రోజులకే చిన్నారి అపహరణ**
**-సిసి ఫుటేజ్ ఆధారంగా గంట్లో పట్టుకున్న పోలీసులు**

**తరంగాలు-హైదరాబాద్,**



పనిమనిషిగా ఇంట్లో చేరిన రెండు రోజులకే 9 నెలల చిన్నారిని ఎత్తుకెళ్లిందో రాక్షసి. తల్లిదండ్రులు గమనించి.. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు... సీసీ ఫుటేజ్ ఆధారంగా... కొన్ని గంటల్లోనే కేసును ఛేదించారు. జహీరాబాద్‌లో నిందితురాలని పట్టుకున్నారు. చిన్నారిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. చిన్నారి దొరకడంతో అటు పేరంట్స్, ఇటు పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. కాస్త ఆలస్యమయితే... నిందితురాలు... తప్పించుకునేదని పోలీసులు అన్నారు. హైదరాబాద్ పాతబస్తీలోని మాదన్నపేటలో జరిగిందీ కిడ్నాప్. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన షహనాజ్‌ఖాన్ అనే మహిళ... చిన్నారి ఇంట్లో రెండు రోజుల క్రితమే పనికి కుదిరింది. చిన్నారి ఆరోగ్యం సరిగాలేకపోవడంతో... చంచల్‌గూడలోని నర్సింగ్‌హోమ్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆ సమయంలోనే... చిన్నారి కిడ్నాప్ అయ్యింది. ఇంట్లో పని ముగించుకుని... ఆస్పత్రికి వచ్చిన షహనాజ్‌ఖాన్ ఎవరికీ తెలియకుండా పాపను ఎత్తుకెళ్లింది. చిన్నారి కనిపించకపోవడంతో... వెంటనే పోలీసులను ఆశ్రయించారు తల్లిదండ్రులు. సమీపంలోని సీసీ కెమరాలను పరిశీలించిన పోలీసులు... షహనాజ్‌ఖాన్ పాపను కిడ్నాప్ చేసినట్టు గుర్తించారు. ఆమె అక్కడి నుంచి ఎక్కడెక్కడికి వెళ్లిందని.. సీసీ ఫుటేజ్‌ను పరిశీలించారు. హైదరాబాద్ ఎంజీబీఎస్‌లో జహీరాబాద్ బస్సు ఎక్కినట్టు గుర్తించారు. వెంటనే జహీరాబాద్ పోలీసులను అప్రమత్తం చేశారు... మాదన్నపేట పోలీసులు. జహీరాబాద్ పోలీసులు వెంటనే... బస్టాండ్ దగ్గరకు చేరుకుని వేచి చూశారు. షహనాజ్‌ఖాన్ ఎక్కిన బస్సు కోసం ఎదురుచూశారు. ఆ బస్సు రాగానే అప్రమత్త మయ్యారు. చిన్నారితోపాటు బస్సు దిగిన షహనాజ్‌ఖాన్‌ను వెంటనే అదుపులోకి తీసుకున్నారు. చిన్నారిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. కిడ్నాప్ జరిగిన కొన్ని గంటల్లోనే పోలీసులు కేసును ఛేదించారు. చిన్నారిని సేఫ్‌గా పేరంట్స్‌కు అప్పగించారు. నిందితురాలు షహనాజ్‌ఖాన్... ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మహిళగా గుర్తించారు. అయితే... ఆమె చిన్నారిని ఎందుకు కిడ్నాప్ చేసింది...? ఎక్కడికి తీసుకెళ్లాలని అనుకుంది...? ఆమె వెనుక కిడ్నాప్ ముఠా ఉందా..? అన్న కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు . చిన్నారి క్షేమంగా తమ చెంతకు చేరడంతో తల్లిదండ్రులు సంతోషపడుతున్నారు. పాప కిడ్నాప్ అయినట్టు వెంటనే గుర్తించడం... త్వరత్వరగా దర్యాప్తు జరగడంతో నిందితురాలిని పట్టుకోగలిగారు. చిన్నారులను కిడ్నాప్ చేసి... వారిని చిత్రహింసలు పెట్టి దివ్యాంగులుగా మారుస్తున్న ఘటన వెలుగుచూసింది. పిల్లలను
దివ్యాంగులుగా మార్చి.. వారితో బెగ్గింగ్ చేయిస్తోంది ఈ ముఠా. ఈ మధ్య కాలంలో పిల్లల కిడ్నాప్‌లు ఎక్కువవుతున్నాయని... చిన్న పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచిస్తున్నారు పోలీసులు. గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

# డబ్బుకోసం దారుణ హత్య

**-ఫోటో షూట్ కోసమని పిలిచి ఫోటో గ్రాఫర్ హత్య**


**తరంగాలు-విశాఖపట్టణం,**
ఫోటోషూట్ కోసం ఫోటోగ్రాఫర్‌ని పిలిచి చంపేసి 10లక్షల విలువ చేసే కెమెరాను దొంగలించిన ఘటన వైజాగ్‌లో చోటు చేసుకుంది. పెళ్లిళ్లు, ఇతర ఫంక్షన్లకు ఫోటోలు తీసి జీవనం సాగిస్తున్న 23ఏళ్ళ సాయి పవన్ కళ్యాణ్ అనే యువకుడిని ఫోటో షూట్‌కి రమ్మని షణ్ముఖ్ అనే వ్యక్తి పిలిచాడు. వైజాగ్ నుండి రాజమండ్రికి చేరుకున్న పవన్ కళ్యాణ్‌ను తన స్నేహితులతో కలిసి రిసీవ్ చేసుకొని ముందుగా ప్లాన్ చేసినట్టుగా మర్డర్ చేసి కెమెరా సహా ఇతర సామాగ్రిని దోచుకున్నారు. ఫిబ్రవరి 29న పవన్ కళ్యాణ్ కనిపించట్లేదంటూ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు పవన్ కళ్యాణ్ తల్లిదండ్రులు. కంప్లైంట్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు, కోనసీమ జిల్లా మూలస్థానం వద్ద పవన్ కళ్యాణ్ మృతదేహాన్ని గుర్తించారు. ఫిబ్రవరి 26న ఈ హత్య జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో మొదటి ముద్దాయి షణ్ముఖ్, అతని స్నేహితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు కెమెరా కోసమే ఈ హత్య చేశారని నిర్ధారించారు. కాల్ డేటా ఆధారంగా ఈ కేసును ఛేదించామని, పవన్ కళ్యాణ్ వద్ద ఉన్న 10లక్షల విలువ చేసే కెమెరా కోసం తన స్నేహితులతో కలిసి ఈ హత్యకు పాల్పడ్డట్టు షణ్ముఖ్ ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. డబ్బు కోసం నేటి యువత ఎంతకైనా దిగజారుతుందని ఈ సంఘటన మరోసారి నిరూపించింది. డబ్బు యావలో యువత పక్కదారి పట్టాలకుండా, ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ఉండేలా తల్లితండ్రుల నుండి పోలీసుల వరకు అందరు బాధ్యత వహించాలి.



# జనసేన రెండో జాబితాపై పవన్ కసరత్తు

**-10మందితో రెండో జాబితా ప్రకటించే అవకాశం**

**తరంగాలు-అమరావతి,:** ఏపీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ దూకుడు పెంచారు. జనసేన అభ్యర్థుల రెండో జాబితా విడుదలకు కసరత్తు చేస్తున్నారు. పవన్ రెండో లిస్టును ప్రకటించే అవకాశం ఉంది. టీడీపీతో పొత్తులో భాగంగా 24 సీట్లలో పోటీచేస్తున్న జనసేన.. తొలి జాబితాలో ఐదుగురు అభ్యర్థులను ప్రకటించింది. తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్, నెల్లిమర్ల నుంచి లోకం మాధవి, అనకాపల్లి నుంచి కొణతాల రామకృష్ణ, రాజానగరం నుంచి బత్తుల బలరామకృష్ణ , కాకినాడ రూరల్ నుంచి పంతం నానాజీ పేర్లను ప్రకటించింది.ఇక రెండో జాబితాలో 10మంది అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. విజయవాడ వెస్ట్, అవనిగడ్డ, రాజోలు, నర్సాపురం, నిడదవోలు, విశాఖ సౌత్, చీరాల, తిరుపతి, గుంటూరు వెస్ట్, చీరాల లేదా దర్శిస్థానానికి అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. దాంతోపాటు తిరుపతి నుంచి కూడా పోటీకి జనసేన



పట్టు బడుతోంది. అంతేకాకుండా.. బలిజ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి కోసం ప్రయత్నంచేస్తున్నట్లు సమాచారం.. జనసేన పరిశీలనలో ఉమ్మడి చిత్తూరు జిల్లా బలిజ నేతల పేర్లు ఉన్నట్లు చెబుతున్నారు. సరైన అభ్యర్థిని బరిలోకి దించేలా పవన్ కల్యాణ్ ముందస్తుగా ప్లాన్ చేసుకుంటున్నట్లు చెబుతున్నారు. ఇక ఈ రెండో జాబితాలో తను పోటీ చేసే స్థానంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ క్లారిటీ ఇవ్వనున్నారా.? లేదా.? అనేది ఆసక్తికరంగా మారింది. కాగా, ముందస్తుగా కొందరు అభ్యర్థుల పేర్లను ప్రకటించిన తర్వాత.. మూడో జాబితాలో పోటీచేసే అన్ని స్థానాల అభ్యర్థుల పేర్లను ప్రకంటించనున్నట్లు సమాచారం.

# వికసిత భారత్‌కు మీ మద్దతు కావాలి

**-అభివృద్ధిలో మీ భాగస్వామ్యం ఎంతో ముఖ్యం**
**-కాళేశ్వరం అవినీతిలో విచారణపై అనుమానాలు**
**-ఆదిలాబాద్ విజయ సంకల్ప సభలో ప్రధాని మోదీ**




తరంగాలు-ఆదిలాబాద్
వికసిత్ భారత్ కోసం తమ పార్టీ కృషి చేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇందుకోసం అనేక కార్యక్రమాలతో ముందుకు పోతున్నామని అన్నారు. ఈ పదిహేను రోజుల్లోనే చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోదీ ఈ సందర్భంగా వివరించారు. అభివృద్ధికి తాము ఎంతగా కట్టుబడి ఉన్నామో తెలిపారు. ప్రజలంతా తమ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగం కావాలని పిలుపుని÷-చారు. ఆదిలాబాద్‌లో భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన 'విజయ సంకల్ప సభ'లో ఆయన మాట్లాడారు. ఇది ఎన్నికల సభ కాదని.. అభివృద్ధి ఉత్సవమని చెప్పారు. 15 రోజుల్లో 5 ఎయిమ్స్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఆదివాసీ మహిళను రాష్ట్రపతిని చేశామన్నారు. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 400 సీట్లు గెలవాలన్నారు. కాంగ్రెస్, భారాసపై ఈ సందర్భంగా మోదీ పలు విమర్శలు చేశారు.'భారాస ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం కుంగింది. ఈ విషయంలో ఆ పార్టీతో కాంగ్రెస్ కుమ్మక్కవుతోంది. గతంలో మీరు తిన్నారు.. ఇప్పుడు మేం తింటాం అన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉందని విమర్శలు చేశారు. ఈ అవినీతిపై విచారణలో కాంగ్రెస్ చిత్తశుద్ధితో ముందుకు సాగడం లేదన్నరు. భారాస పోయి కాంగ్రెస్ వచ్చినా పాలనలో ఎలాంటి మార్పు రాలేదు. రాష్ట్రంలో సమ్మక్క-సారక్క పేరుతో గిరిజన విశ్వవిద్యాలయాన్ని స్థాపించాం. 140 కోట్ల మంది ప్రజలే నా కుటుంబం. ప్రజల కలల సాకారం కోసం నేను పనిచేస్తా. మోదీ గ్యారంటీ అంటే.. కచ్చితంగా అమలయ్యే గ్యారంటీ. దేశంలో 7 మెగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేయబోతున్నాం. అందులో ఒకటి తెలంగాణలో పెడతాం అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా మోదీ కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ తన ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి మోదీ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కూడా వచ్చే మార్పు ఏమీ ఉండబోదని పెదవి విరించారు. రెండు పార్టీల విధానం ఒక్కటేనని విమర్శించారు. కుటుంబ పాలనలో ఒకటి దోచుకోవడం రెండు అబద్దాలు వ్యాప్తి చేయడమే వారి విధానాలు అని విమర్శలు చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని విమర్శలు చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేస్తోందని ప్రశ్నించారు మోదీ. కుటుంబ పాలనలో ఉన్న పార్టీలన్నీ ఒక్కటవుతాయని వారిని నమ్మొద్దని ప్రజలకు మోదీ సూచించారు. బీజేపీ మాత్రమే దేశాభివృద్ధి లక్ష్యంతో పాలన చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం తాను చేస్తున్న పర్యటనలు ఎన్నికలకు సంబంధం లేదన్న మోదీ... తాను వికసిత్ భారత్‌లో భాగమవ్వాలని ప్రజలను కోరేందుకే వస్తున్నట్టు ప్రకటించారు. పదేళ్ల బీజేపీ పాలనలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వాటిలో చాలా ప్రాజెక్టులు తెలంగాణకు కేటాయించినట్టు వివరించారు మోదీ. రెండు ఐఐటీలు, ఓ ట్రిపుల్ ఐటీ, ఒక ఐఐఎం, ఎయిమ్స్ ఇవాళ ప్రారంభించిన మరికొన్ని ప్రాజెక్టులు అన్నింటిని కూడా ప్రజలకు తెలిపారు. ఆదిలాబాద్‌కు చాలా చరిత్ర ఉందని ఎందరో స్ఫూర్తినిచ్చే నేతలు ఉన్నారని అన్నారు మోదీ. ఇలాంటి ప్రాంతం నుంచే ముర్ము అనే మహిళ రాష్ట్రపతి అయ్యారని తెలిపారు. తెలంగాణలోని గిరిజన నేతల్లో కూడా పేరున్న వాళ్లు ఉన్నారని వివరించారు. రాంజీ గోండు పేరుతో హైదరాబాద్‌లో మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామని... సమ్మక్క సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ, పసుపు బోర్డు ఇలా చాలా విషయాల్లో తెలంగాణకు తోడ్పాటు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి, ఎంపిలు సోయం బాపూరావు, బండి సంజయ్, అర్వింద్, ఈటెల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ హైకమాండ్ అవకాశమిస్తే చూద్దాం

**-నేను సాధారణ కార్యకర్తను మాత్రమే**
**-అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా పూర్తి చేస్తా**
**-ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీపై గవర్నర్ ఆసక్తికర వ్యాఖ్యలు**



తరంగాలు-హైదరాబాద్,
పార్లమెంట్ ఎన్నికల బరిలోకి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రెడీ అవుతున్నారంటే అవుననే చెప్పాలి. దేవుడు కరుణించి భారతీయ జనతా పార్టీ హైకమాండ్ అవకాశమిస్తే చూద్దామంటున్నారు తమిళిసై. అటు అధిష్ఠానం కూడా కన్యాకుమారి లోక్‌సభ స్థానంపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. తమిళనాడులోని లోక్‌సభ స్థానాలలో బీజేపీకి మంచి పట్టు ఉన్న స్థానం కన్యాకుమారి. దీంతో అక్కడ నుంచి తమిళిసైని పోటీ చేయించాలని బీజేపీ కసరత్తు చేస్తోంది. కన్యాకుమారిలో నాడార్ సామజిక వర్గం అత్యధికంగా ఉన్నారు. దీంతో అదే సామాజిక వర్గానికి చెందిన తమిళిసైకి ఇవ్వాలని బీజేపీ ఆలోచన చేస్తోంది. నాడార్ సామజిక వర్గానికి చెందిన నటుడు విజయ్ వసంత్‌పై తమిళిసైని పోటీ ఉంచేలా బీజేపీ కసరత్తు మొదలు పెట్టింది.. తెలంగాణ గవర్నర్ తమిళిసై ఎన్నికల్లో పోటీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక ఇదే విషయమై తమిళిసైను ప్రశ్నించగా..దేవుడు కరుణించి, అటు బీజేపీ హైకమాండ్ కూడా అవకాశమిస్తే చూద్దామన్నారు తమిళిసై..తాను సాధారణ కార్యకర్తనని, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా పూర్తి చేస్తానన్నారు. అలాగే భవిష్యత్‌లో బీజేపీ హైకమాండ్ ఏ బాధ్యతలు అప్పగించినా చేస్తా అన్నారు తమిళిసై. తమిళనాడు బిజెపి అధ్యక్షురాలిగా పనిచేసిన తమిళిసై సౌందర్యారాజన్ కి కేంద్రం గవర్నర్ గా అవకాశం కల్పించింది. 2019 సెప్టెంబర్ లో గవర్నర్ గా నియమిస్తూ రాష్ట్రపతి ఆదేశాలు జారీ చేశారు. ఆతర్వాత పుదుచ్చేరి ఇంచార్జ్ లెఫ్టినెంట్ గవర్నర్ గా కూడా అదనపు బాధ్యతలు చేపడుతున్నారు. తెలంగాణ గవర్నర్‌గా, అలాగే పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టాక తనదైన మార్క్ చూపించారు తమిళిసై. తమిళిసై తీసుకున్న అనేక నిర్ణయాలు సంచలనంగా మారాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ తమిళిసై అన్నట్లుగా మారింది. గవర్నర్ గా తమిళిసై సౌందర్యరాజన్ పదవీకాలం మరో నాలుగు నెలల్లో పూర్తి కానుంది. మరోసారి గవర్నర్ గా తమిళిసై ని కొనసాగిస్తారని చర్చ జరుగుతుండగా తాజాగా ఆమె ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో పోటీకి ఆసక్తిగా ఉన్నారన్న వ్యాఖ్యలు చేశారు తమిళిసై సౌందరాజన్. నాడార్ సామజిక వర్గానికి చెందిన తమిళిసైకి ఇవ్వాలని బీజేపీ ఆలోచన ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 2014 లో కన్యాకుమారి నుంచి గెలిచి కేంద్ర సహాయమంత్రిగా రాధాకృష్ణన్ పనిచేశారు. 2019లో డీఎంకే కూటమిలో కాంగ్రెస్ ఈ స్థానాన్ని గెలుచుకుంది. నాడార్ సామజిక వర్గానికి చెందిన నటుడు విజయ్ వసంత్ పై తమిళిసై ని పోటీ దింపాలని బీజేపీ కసరత్తు చేస్తుంది. ఇపుడు పోటీపై ఆమె చేసిన వ్యాఖ్యలతో తిరిగి రాజకీయ ప్రవేశంపై జరుగుతున్న ప్రచారానికి తెరపడినట్లు అయ్యింది. ఇంకా గవర్నర్ గా పదవీకాలం ఉన్నా ముందుగానే రాజీనామా చేయించి పోటీ చేయించే ఆలోచనలో బీజేపీ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది.

# గువ్వలచెరువు ఘాట్లో రోడ్డు ప్రమాదం
# బస్సును ఢీకొన్న లారీ





తరంగాలు-అమరావతి
ఘాట్ రోడ్లలో ప్రయాణం అంటేనే గుండెల్లో గుబులు పుడుతుంది. ముఖ్యంగా రాత్రి ప్రయాణాలు అంతకుమించి భయాన్ని కలిగిస్తాయి. ఇదే క్రమంలో కడప జిల్లాలోని గువ్వలచెరువు ఘాట్ మొదటి మలుపు వద్ద జరిగిన ప్రమాదం తీవ్రత తక్కువైనా అందర్నీ భయభ్రాంతులకు గురిచేస్తుంది. అతివేగంగా వచ్చిన లారీ.. బస్సును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఓ ప్రయాణికుడు మృతి చెందాడు. కడప జిల్లాలోని గువ్వల చెరువు ఘాట్ ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం అక్కడ ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంది. గతంలో గువ్వలచెరువు ఘాట్లో అనేక ప్రమాదాలు జరిగాయి. భారీ యాక్సిడెంట్లు నమోదు అయ్యే ఈ ప్రాంతాల్లో చాలా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించినప్పటికీ ఘాట్ రోడ్లలో అతివేగంగా ప్రయాణించడంతోనే ఈ ప్రమాదాలు జరుగుతున్నట్లు అర్థమవుతుంది. అర్ధరాత్రి జరిగిన సంఘటన కూడా ఎందుకు నిదర్శనమే. కడప నుంచి బెంగళూరుకు బయలుదేరిన ఆర్టీసీ బస్సు అలానే రాయచోటి నుంచి కడపకు బయలుదేరిన లారీ రెండు కూడా ఢీకొన్నాయి. గువ్వల చెరువు ఘాట్ మొదటి మలుపులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘాట్ రోడ్డు?లో దిగుతున్న లారీ అతివేగంగా రావటం అలాగే ఘాట్ పైకి ఎక్కుతున్న బస్సు టర్నింగ్ దగ్గర స్లోగా ప్రయాణించడంతో అతివేగంగా వచ్చిన లారీ బస్సును ఢీకొంది. బస్సులో 27వ నెంబర్ సీటు వద్ద కూర్చున్న ప్రయాణికుడిని లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సును ఢీ కొట్టిన తరువాత లారీ వేగం తగ్గకుండా అదే స్పీడ్?లో వస్తుండటంతో బస్సును గువ్వలచెరువు ఘాట్లో లోయలో పడింది. లోయ ఎత్తు తక్కువగా ఉండడంతో లారీలో ఉన్నవారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. లారీ డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు చెబుతున్నారు. ఏదేమైనా ఘాట్లో ప్రమాదాల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయటం ప్రమాదాలు జరిగే ప్రదేశంలో ప్రమాద హెచ్చరికలు జారీ చేయడం వంటివి చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు. నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతున్న గువ్వల చెరువు ఘాట్లో పోలీస్ పికెటింగ్ కూడా ఏర్పాటు చేయాలని స్థానికులు భావిస్తున్నారు. గువ్వల చెరువు ఘాట్ రెండు జిల్లాలకు మధ్య ఉంటుంది ఇటు కడప అటు అన్నమయ్య జిల్లాలకు బోర్డర్గా ఉన్న గువ్వల చెరువు ఘాట్లో ప్రమాదాలు జరిగినప్పుడల్లా పోలీసులకు పెద్ద సవాలుగా మారుతోంది

# 5 సీట్లలో ఏదైనా ఒక్కటి ఇవ్వండి

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**




తరంగాలు-హైదరాబాద్,
తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల వాతావరణం నెలకొంది. తెలంగాణలో కాంగ్రెస్‌తో పొత్తులో ఉన్న సీపీఐ.. ఎంపీ సీట్‌పై ఆశలు పెట్టుకుంది. పొత్తులో భాగంగా ఎంపీ సీటు ఇవ్వాలని కాంగ్రెస్‌ని కోరుతుంది సీపీఐ. ఈమేరకు తెలంగాణలో 5 ఎంపీ స్థానాలు ప్రతిపాదించింది సీపీఐ. ఖమ్మం, నల్గొండ, భువనగిరి, వరంగల్, పెద్దపల్లి ఎంపీ సీట్లలో ఏదో ఒక సీటు కేటాయించాలని కాంగ్రెస్‌కి విజ్ఞప్తి చేశారు తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. ప్రతిపాధించిన 5 ఎంపీ స్థానాల్లో ఒక్కటైన ఇస్తుందని ఆశీస్తున్నట్లు చెప్పారు కూనంనేని. ఖమ్మంలో పార్లమెంటరీ నియోజక వర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. రాష్ట్రంలోని మిగిలిన స్థానాలతో పోలిస్తే ఈ ఐదు ఎంపీ సీట్ల పరిధిలో బలంగా ఉన్నామని సీపీఐ చెప్తోంది. కాంగ్రెస్ సహకరించి ఒక సీటు కేటాయిస్తే.. గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తుంది సీపీఐ. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొత్తు పెట్టుకుని ఒక సీటు కేటాయించినట్టే.. ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లోనూ ఒక సీటు కేటాయించాలని కోరుతోంది సీపీఐ. ఒక్క సీటైనా ఇచ్చేలా ఒప్పిస్తామని చెప్తున్నారు కూనంనేని. కమ్యూనిస్టులు ఉంటేనే ఇండియా కూటమికి స్ట్రెంత్ అని తమకు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ స్థానామైన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండియా కూటమీలో భాగంగా తమిళనాడులో సీపీఐకి డీఎంకే రెండు సీట్లు కేటాయించిందని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో బీఆర్ఎస్ మనుగడ రోజురోజుకి తగ్గిపోతుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్లేస్‌ను బీజేపీ భర్తీ చేసేందుకు చేస్తున్న ప్లాన్స్‌ని కాంగ్రెస్ తిప్పికొట్టాలని చెప్పారు. సీపీఐ పొత్తుతో కాంగ్రెస్‌కి మరింత బలం చేకూరుతుందని కూనంనేని సాంబశివరావు చెప్పారు

# విద్యారంగానికి ఢిల్లీ ప్రభుత్వం పెద్దపీట

**-16వేల కోట్లు కేటాయింపు**




తరంగాలు-న్యూఢిల్లీ
ఢిల్లీ ప్రభుత్వం సోమవారం ప్రకటించిన 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ.16,396 కోట్లు కేటాయించింది. ఢిల్లీ ఆర్థిక మంత్రి అతిషీ సింగ్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ ? 76,000 కోట్లతో 'రామరాజ్యం' బడ్జెట్‌ను సమర్పించారు. ఒక్క విద్యా రంగానికే 16 వేల కోట్లు కేటాయించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ బడ్జెట్‌ను సమర్పించిన ఆర్థిక మంత్రి అతిషీ సింగ్ మాట్లాడుతూ నగరవాసులకు నాణ్యమైన విద్యను అందించడంపై దృష్టి పెట్టడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అని అన్నారు. కేజ్రీవాల్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు గణనీయంగా మారాయని మంత్రి హైలైట్ చేశారు. గత 10 ఏళ్లలో ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల్లో పెను మార్పులు తీసుకొచ్చామని, దేశ రాజధానిలో విద్యారంగానికి రెట్టింపు బడ్జెట్‌ను పెంచామని, ఈరోజు ఢిల్లీలో విద్యారంగానికి రూ.16,396 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. "కేజ్రీవాల్ ప్రభుత్వానికి ముందు ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి బాగా లేదు. ప్రజలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి చదవవలసి వచ్చేది," అని విద్యా శాఖ మంత్రి అతిషీ తెలిపారు. ఢిల్లీలో విద్యారంగాన్ని మెరుగుపరచడంలో మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా గణనీయమైన పాత్ర పోషించారని అతిషీ అన్నారు. కేజ్రీవాల్ నేతృత్వంలోని ఢిల్లీ ప్రభుత్వం ఉపాధ్యాయుల శిక్షణపై కసరత్తు చేస్తోందని, ఇప్పటి వరకు 47,914 మంది టీచర్లను రెగ్యులర్ చేసిందని, ప్రస్తుతం 7,000 ఖాళీల కోసం రిక్రూట్‌మెంట్ ప్రక్రియ జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు. కేజ్రీవాల్ ప్రభుత్వ హయాంలో ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఫలితాలు మెరుగయ్యాయని, ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన ఫలితాలు సాధించారని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ-ఇన్‌స్టిట్యూట్‌లలో మొత్తం 93,000 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే విశ్వవిద్యాలయాల్లో సీట్లు 20,000 పెరిగాయని అతిషి పేర్కొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 76,000 కోట్లతో సోమవారం రాష్ట్ర అసెంబ్లీలో అతిషి బడ్జెట్‌ను సమర్పించారు. 'రామరాజ్యం' కలను సాకారం చేసేందుకు

# సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన భూమా కిషోర్ రెడ్డి

తరంగాలు-అమరావతి
ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వేళ చాలా మంది పార్టీలు మారుతున్నారు. అధికార వైసీపీలోకి భారీగా చేరికలు కనిపిస్తున్నాయి. ఆళ్లగడ్డ బీజేపీ ఇన్‌ఛార్జి భూమా కిషోర్ రెడ్డి సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. సోమవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఆయన.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. భూమా కిషోర్ రెడ్డితో పాటు భూమా వీరభద్రారెడ్డి, గంధం భాస్కర్‌రెడ్డి, అంబటి మహేశ్వరరెడ్డి, పలువురు స్థానిక బీజేపీ నేతలు కూడా వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి (నాని), వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



తరంగాలు
RNI. TELTEL/2022/83463
Tharangalu Daily News Paper




## 19 ఏళ్ల కెరీర్ పూర్తి చేసుకున్న తమన్నా

తన నటనతో ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్నారు నటి తమన్నా. ఆమె సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి 19 ఏళ్లు పూర్తయింది. దీంతో సినీ ప్రముఖులు, అభిమానులు అభినందనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా నటి కాజల్ అగర్వాల్ శుభాకాంక్షలు చెబుతూ అభిమానులు ఎడిట్ చేసిన తమన్నా పోస్టర్లను షేర్ చేశారు. దీనికి తమన్నా రిప్లై ఇచ్చారు. 'థాంక్యూ కాజు. ఇన్ని సంవత్సరాల నుంచి నాకెంతో మద్దతుగా నిలిచావు. హద్దులు లేనిప్రేమను పంచావు. నీ లాంటి స్నేహితురాలు ఉండడం వల్లే నా కెరీర్ హాయిగా కొనసాగుతోంది. అభిమానుల అద్భుతమైన అంకితభావం, వాళ్ల ఉత్సాహం నాకు రెట్టింపు శక్తినిస్తాయి. మీ అందరికీ నచ్చే చిత్రాలను అందిస్తానని హామీ ఇస్తున్నా. రానున్న సంవత్సరాలు ప్రేమతో నిండిన లెక్కలేనన్ని జ్ఞాపకాలను అందిస్తాయని ఆశిస్తున్నా' అని రిప్లై ఇచ్చారు. తమన్నా 2005లో హిందీ సినిమా 'చాంద్ సా రోషన్ చెహ్రా'తో తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. అదే ఏడాది 'శ్రీ' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అగ్ర హీరోల సరసన నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు వెబ్ సిరీస్‌లలో నటిస్తున్నారు. ప్రస్తుతం నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. తెలుగులో 'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న 'ఓదెల 2'లో తమన్నా ప్రధాన పాత్రధారిగా నటిస్తున్నారు. అశోక్‌తేజ దర్శకుడు. సంపత్ నంది టీమ్ వర్క్స్‌తో కలిసి మధు క్రియేషన్స్ పతాకంపై డి.మధు నిర్మిస్తున్నారు. హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్.సింహ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## భీమా విజయం సాధిస్తుంది: గోపీచంద్

ఇప్పుడు మంచి విజయం కోసం ఎదురు చూస్తున్న నటుల్లో గోపీచంద్ ఒకరు. అతనిప్పుడు ఒక యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఎ హర్ష దర్శకత్వం వహిస్తున్నారు, కె కె రాధామోహన్ నిర్మాత. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ కథానాయికలుగా నటించారు. మార్చి 8న మహా శివరాత్రి సందర్భంగా ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సినిమా ప్రీ విడుదల వేడుక హన్మకొండ వరంగల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కథానాయకుడు గోపీచంద్ మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత మీ అందరినీ చూడటం చాలా ఆనందంగా వుంది. ఇన్నేళ్ళ నుంచి నన్ను మీ గుండెల్లో పెట్టి చూసుకుంటున్న మీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని చెప్పారు. 'భీమా' సినిమా గురించి చెపుతూ, ఈ సినిమా మొదలుపెట్టడానికి మా కో ప్రొడ్యూసర్ శ్రీధర్ గారు కారణం. ఆయనే దర్శకుడు హర్షని నాకు పరిచయం చేశారు. 'భీమా' అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది, ప్రతి సన్నివేశం చాలా బావుటుంది అని చెప్పారు గోపీచంద్. 'నేను సాధారణంగా ఇలా చెప్పాను... కానీ ఈ సినిమా కేక పుట్టిస్తుంది. అందులో సందేహం లేదు. ఇంత బాగా సపోర్ట్ చేసిన నిర్మాత రాధమోహన్ గారికి ధన్యవాదాలు,' అని చెప్పారు గోపీచంద్. ఈ సినిమాకి సంగీత దర్శకుడు రవి బస్రూర్ అద్భుతమైన సంగీతం ఇచ్చారని అతన్ని కొనియాడారు గోపీచంద్. ఈ 'భీమా' సినిమాకి వేరే లెవల్ లో సంగీతం కొట్టాడు. అలాగే యాక్షన్ కొరియోగ్రాఫర్స్ రామ్ లక్ష్మణ్, వెంకట్, రవి వర్మ చాలా ఎక్స్ ట్రార్డినర్గీ ÷ట్ సీక్వెన్స్ ఇచ్చారని చెప్పారు. ఇంటర్వెల్, క్లైమాక్స్ ఫైట్స్ గొప్పగా అలరిస్తాయి. అజ్జు చాలా పవర్ ఫుల్ డైలాగ్స్ రాశాడు. తను చాలా మంచి రైటర్ అవుతాడు అని తన సినిమా ఈసారి విజయం సాధిస్తుందని చాలా నమ్మకంగా చెప్పారు గోపీచంద్..



## పెళ్లి సందడితో లగ్గం సినిమా

సుభిషి ఎంటర్‌టైన్‌మెంట్ పై వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా లగ్గం భీమదేవరపల్లి బ్రాంచి సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రమేష్ చెప్పాలఈ సినిమాకు రచన, దర్శకత్వం వహిస్తున్నారు. సాయి రోనాక్, ప్రగ్యా నగ్రా జంటగా నటిస్తున్న ఈ సినిమాలో రాజేంద్రప్రసాద్, రోహిణి, ఎల్.బి శ్రీరామ్, సప్తగిరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కాసర్ల శ్యామ్ సాహిత్యం, చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు. మన తెలుగు సంప్రదాయంలోని తెలంగాణ పెళ్లినీ కన్నుల విందుగా చూపించ బోతున్నామని, ప్రతి ఒక్కరు ఈ చిత్రం గురించి మాట్లాడుకుంటారని, కళ్ళ ముందు కొత్త ఎక్స్పీరియన్స్ ను ఉంచే ఈ సినిమా.. కొన్ని తరాలు గుర్తుంచుకునే చిత్రం అవుతుందని...' అని దర్శకుడు రమేష్ చెప్పాల నిర్మాత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా.నటుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. 'ఇది వరకు తెలుగు సాంప్రదాయంలో జరిగే పెళ్లి కాన్సెప్ట్ తో చాలా చిత్రాలు వచ్చాయని, అందుకు భిన్నంగా ఈ లగ్గం సినిమా ఉండ బోతోందని తెలంగాణదనం ఉట్టిపడే విధంగా దర్శకుడు రమేష్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడని' అన్నారు. అన్ని రకాల హంగులతో దర్శకుడు లగ్గం యూనివర్స్ ను క్రియేట్ చేయబోతున్నాడని నటి రోహిణి తెలిపింది.

## శ్రీలీలను వెంకీ కుడుముల పక్కన పెట్టారా?

తెలుగు నటి శ్రీలీల గత సంవత్సరం అంతా తెలుగు సినిమాలతో చాలా బిజీగా ఉండేది. ఆమె తేదీలు దొరకటమే కష్టంగా వుంది అని పరిశ్రమలో ఒక టాక్ కూడా నడిచింది. నటుడు నితిన్ అయితే ఆమె ఎప్పుడు షూటింగ్ వస్తుంది, ఎన్ని గంటలు షూటింగ్ చేస్తుంది, ఆ కేటాయించిన గంటల్లో ఆమెతో ఎటువంటి సన్నివేశాలు చెయ్యాలి అనేదే మాకు పెద్ద ఛాలెంజ్ అని తన 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' చిత్ర ప్రచార సభల్లో చెప్పారు కూడా. మరి అంత బిజీగా వున్న శ్రీలీలని దర్శకుడు వెంకీ కుడుములతో చెయ్యబోయే తదుపరి సినిమాలో కూడా ఎందుకు తీసుకున్నారు అంటే దర్శకుడు వెంకీ ఆమే కావాలి అన్నారని, చెప్పారు నితిన్. గత సంవత్సరం శ్రీలీల చేసిన సినిమాలు వరసగా 'స్కంద', 'భగవంత్ కేసరి', 'ఆదికేశవ; 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' అలాగే ఈ సినిమాలకి కొనసాగింపుగా ఈ సంవత్సరం సంక్రాంతికి 'గుంటూరు కారం' విడుదలైంది. రెండు రోజుల క్రితం నితిన్, వెంకీ కుడుములు సినిమా 'రాబిన్ హుడ్' సినిమా షూటింగ్ గురించి తాజా సమాచారం ఇస్తూ ఒక అధికారిక ప్రకటన వచ్చింది. ఏమైందో ఏమో కానీ అందులో శ్రీలీల పేరు లేకపోవటం ఆసక్తికరం. ఈ సినిమాలో మొదట రష్మిక మందన్న కథానాయిక అనుకున్నారు, కానీ ఆమె అప్పట్లో హిందీ సినిమాతో బిజీగా ఉండటం వలన ఆమెకి బదులు శ్రీలీలని తీసుకున్నారు. కానీ ఇప్పుడు పంపిన అధికారిక ప్రకటనలో తారాగణం అంటూ నితిన్, వెన్నెల కిశోర్, రాజేంద్ర ప్రసాద్ పేర్లు చెప్పారు కానీ శ్రీలీల పేరు అందులో లేదు. అంటే శ్రీలీల ఈ మూవీ నుండి తప్పుకున్నారా, లేక నితిన్ అప్పుడు అన్న మాటలకి దర్శకుడు వేరే కథానాయికని పెట్టుకోవాలని అనుకున్నారా అనే విషయం మీద పరిశ్రమలో చర్చ నడుస్తోంది. ఇదిలా ఉండగా నితిన్ కి మంచి విజయాన్ని 'భీష్మ' సినిమాతో అందించిన దర్శకుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో చేస్తున్న'రాబిన్‌హుడ్' చిత్రంలో పూర్తిగా భిన్నమైన లుక్ లో నితిన్ అలరించనున్నారు అని ఆ అధికార ప్రకటనలో చెప్పారు. ఈ సినిమా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు. ఇది ఒక వినోదాత్మక యాక్షన్ అడ్వెంచర్ అని ఇందులో నితిన్ దొంగగా నటిస్తున్నారని చెప్పారు. ఆ ప్రకటన ప్రకారం దర్శకుడు ఇప్పుడు ఇంటర్వెల్ యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ ప్రారంభించారు అని తెలిసింది. రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ ఈ యూనిక్ యాక్షన్ బ్లాక్‌ని ఇంట్రస్టింగ్‌గా డిజైన్ చేస్తున్నట్టుగా తెలిసింది.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**